



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 163 | గురువారం 24 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 163 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 24 THURSDAY JUIY 2025 PAGES : 8 Rs :2-00


## మా దేశంలో పర్యటించండి...

# నారా లోకేశ్‌ను ఆహ్వానించిన యూఏఈ ఆర్థికమంత్రి అబ్దుల్లా బిన్



అమరావతి: డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని నోవాటెల్ హెూటల్‌లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ %-% ఆంధ్రప్రదేశ్ సదస్సులో ఆయన పాల్గొని, ఎఐ మరియు డేటా సెంటర్లపై జరిగిన చర్చలో మాట్లాడారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఏఐ సాంకేతికత అభివృద్ధిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఈ)ని ఆదర్శంగా తీసుకుంటున్నామని, ప్రపంచంలోనే తొలిసారి ఏఐ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన దేశం యుఎఈ అని లోకేశ్ గుర్తు చేశారు. యుఏఈ సహకారంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో యుఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్ బిన్ తక్ ఆల్ మరితో మంత్రి లోకేశ్ సమావేశమై, రెన్యూవబుల్ ఎనర్జీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటల్ గవర్నెన్స్, ఎఐ ఫస్ట్ యూనివర్సిటీ, జీనోమ్ సీక్వెన్సింగ్, క్వాంటమ్ వ్యాలీ, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు. ఈ రంగాల్లో సహకారం అందించాలని యుఏఈని కోరగా, అబ్దుల్ బిన్ సానుకూలంగా స్పందిస్తూ లోకేశ్ ను యుఏఈ పర్యటనకు ఆహ్వానించారు. ఈ సదస్సులో లోకేశ్ క్వాంటమ్ కంప్యూటింగ్ అంశంపైనా మాట్లాడారు. దక్షిణాసియాలోనే మొట్టమొదటి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను రాష్ట్ర రాజధాని అమరావతిలో జనవరి 2026లో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ క్వాంటమ్ కంప్యూటర్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖపట్నంను డేటా సిటీగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, అంతర్జాతీయ సంస్థలు విశాఖలో డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. విద్యారంగంలో సమూల మార్పులపై దృష్టి సారిస్తున్నామని, ఎఐ మరియు క్వాంటమ్ కంప్యూటింగ్‌ను కరిక్యులంలో చేర్చి, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు లోకేష్ తెలిపారు. రోజువారీ పరిపాలనలో ఎఐని వినియోగించి, ప్రజలకు సులభతరమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 'మనమిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టి, 600 రకాల పౌర సేవలను వేగవంతంగా అందిస్తున్నామని, ఇందుకోసం వివిధ శాఖలను అనుసంధానిస్తూ భారీ డేటా లేక్‌ను సిద్ధం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జి42 ఇండియా సీఈఓ మను జైన్, ప్రైమస్ పార్టనర్స్ వైస్ ప్రెసిడెంట్ రక్ష శ్రద్ధ వ్యాఖ్యాతగా పాల్గొన్నారు. ఎఐ, డేటా సెంటర్లు, స్మార్ట్ గవర్నెన్స్ ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించే మార్గాలను అన్వేషిస్తామని మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు.


## ఉపరాష్ట్రపతి ఎన్నిక వేళ జగన్ మార్క్ నిర్ణయం

# కీలక మలుపు..!




అమరావతి: ఉప రాష్ట్రపతి ఎన్నిక వేళ ఏపీ కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటు న్నాయి. ధన్కర్ రాజీనామా ఆమోదంతో ఎన్నికల సంఘం ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం కసరత్తు మొదలు పెట్టింది. లోక్ సభ – రాజ్యసభ సభ్యులతో కూడి ఎలక్టోరల్ కాలేజీ ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటుంది. ఏపీ నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీల ఎంపీలు ఎన్డీఏ అభ్యర్థికే ఓటు వేస్తారు. మరి.. వైసీపీ ఓటు ఎవరికి. జగన్ నిర్ణయం ఏంటి. ప్రస్తుత పరిణామాల్లో జగన్ ఇదే అంశం పై నిర్ణయం.. రాజకీయంగా కీలక మలుపు కానుంది. ఆకస్మికంగా ఉపరాష్ట్రపతి ధన్కర్ తన పదవికి రాజీనామా చేసారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో ఈ వ్యవహారం సంచలనంగా మారింది. ఇదే సమయంలో వెంటనే కొత్త ఉపరాష్ట్రపతిని ఎంపిక చేయా లని ప్రధాని మోదీ డిసైడ్ అయ్యారు. తాజాగా రాష్ట్రపతి ధన్కర్ రాజీనామా ఆమోదించటంతో అటు ఎన్నికల సంఘం ఈ ఎన్నిక కోసం కసరత్తు మొదలు పెట్టింది. కాగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం.. పార్లమెంటు ఉభయ సభల (లోక్‌సభ, రాజ్యసభ) సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటుంది. ఈ ఓటింగ్ రహస్య బ్యాలెట్ విధానంలో జరుగుతుంది. ఏపీలో మూడు పార్టీలు కూటమిగా ఉండటంతో... 21 మంది లోక్ సభ – 4 రాజ్యసభ సభ్యులు ఉన్నారు. వీరు కూటమి అభ్యర్థికే మద్దతుగా ఓటింగ్ లో పాల్గొంటారు. కాగా, వైసీపీ ఎవరి వైపు నిలుస్తుందనేది చర్చ గా మారింది. 2024 ఎన్నికల్లో వైసీపీని ఇదే కూటమి ఓడించటంతో జగన్ నిర్ణయం పైన పార్టీ నేతల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. 2018 సమయంలోనే టీడీపీ కూటమిలో ఉన్నా నాడు ఎన్డీఏ నిర్ణయాలకు జగన్ పార్టీ మద్దతు పలికింది. టీడీపీ ఆ తరువాత కూటమి నుంచి బయటకు రావటం.. 2019 లో ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చింది. 2024 ఎన్నికల వరకు కేంద్రంలోని ఎన్డీఏ బిల్లుకు వైసీపీ షరతు లు లేకుండానే మద్దతుగా నిలిచింది. కాగా, ఇప్పుడు ఏపీలో వైసీపీ నేతల పైన కేసులు.. వరుస అరెస్టుల వేళ జగన్ ఎన్డీఏకే మద్దతిస్తారా అనేది కీలక అంశంగా మారింది. జగన్ కు ఇంకా బీజేపీ ముఖ్య నేతల పరోక్ష మద్దతు ఉందని రాజకీయ వర్గాల్లో ప్రచారం ఉంది. దీంతో.. జగన్ కాంగ్రెస్ కూటమికి ఎట్టి పరిస్థితిల్లోనూ మద్దతు ఇవ్వరని.. ఎన్డీఏ వైపే నిలుస్తారని పార్టీ నేతల అంచనా. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ ఎన్డీఏ కూటమికి మద్దతుగా ఓటింగ్ చేయిస్తే ఇక భవిష్యత్ రాజకీయాలకు ఈ పరిణామం కీలకంగా మారనుంది. అయితే, ఎన్డీఏ కూటమికి ఉప రాష్ట్ర పతి ఎన్నికలో గెలిచేందుకు పూర్తి మెజార్టీ ఉంది. రెండు సభల్లోనూ 786 మంది సభ్యులకు ఓటు హక్కు ఉండగా.. అందులో గెలుపుకు 394 ఓట్లు అవసరం. కాగా, ఎన్డీఏకు 422 ఓట్ల మద్దతు ఉంది. అయితే, అవసరం లేకపోయినా బీజేపీ భవిష్యత్ రాజకీయాల కోసం ఇతర పార్టీలతో మైత్రి కొనసాగించటం 2014 నుంచి కొనసాగుతోంది. అదే 2018 లో వైసీపీని బీజేపీకి దగ్గర చేసింది. వైసీపీకి ఏడుగురు రాజ్యసభ... నలుగురు లోక్ సభ సభ్యుల బలం ఉంది. మరి.. జగన్ ఈ ఎన్నిక విషయంలో వేసే అడుగు భవిష్యత్ రాజకీయాలకు కీలక మలుపు కానుంది.

# సంజయ్‌కు 49 పేజీలతో ముందస్తు బెయిల్ తీర్పా? సుప్రీంకోర్టు ఆశ్చర్యం



దిల్లీ: ఏపీకి చెందిన ఐపీఎస్ అధికారి సంజయ్ ముందస్తు బెయిల్‌కు 49 పేజీలతో రాష్ట్ర హైకోర్టు తీర్పు ఇవ్వడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ సమయంలోనే ఉన్నత న్యాయస్థానం మొత్తం కేసు విచారణ, 'మినీ ట్రయల్' జరిపినట్లు ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది .అగ్నిమాపకదళం డీజీగా సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ దాఖలైన కేసులో ఏపీ హైకోర్టు గతంలో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం నేడు విచారణ జరిపింది. అవినీతి జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా సంజయ్‌కు హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చిందని ఏపీ ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించారు. 49 పేజీలతో ముందస్తు బెయిల్ తీర్పు ఇవ్వడాన్ని చూసి ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ.. కేసుకు సంబంధించిన ఒప్పంద పత్రం, ఇన్వాయిస్‌లను సమర్పించాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈనెల 30కి వాయిదా వేసింది.

# పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం... పోస్టర్ విడుదల చేసిన మంత్రి నాదెండ్ల



అమరావతి: ప్రపంచ దేశాలకు పెద్ద సవాలుగా మారిన పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పీ4 పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం' అనే సమగ్ర విధానాన్ని రూపొందించిందని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం నాడు సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం అనంతరం ఆయన అధికారులతో కలిసి పీ4 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం వివరాలతో త్వరలో www.zeropovertyp4.ap.gov.in వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.

**ఎన్నారైలు, తెనాలి వాసుల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో ఎన్నారైలు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన తెనాలి వాసుల సహకారం తీసుకుంటామని, వారిని భాగస్వాములుగా మార్చే ప్రణాళికను చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా ఎక్కువ మంది మహిళలకు, యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.

**2047 విజన్... 2029 నాటికి 50 లక్షల కుటుంబాలకు మద్దతు**

కూటమి ప్రభుత్వం 2047 విజన్‌లో భాగంగా, 2029 నాటికి 50 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు నడిపించేందుకు ఈ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించిందని మంత్రి వివరించారు. పేదల సంక్షేమం, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి వారికి అవసరమైన మద్దతు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. నిరుపేద కుటుంబాలను "బంగారు కుటుంబాలుగా" మార్చడమే పీ4 ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**తెనాలి నియోజకవర్గంలో పీ4 అమలు**

తెనాలి నియోజకవర్గంలో సుమారు 14,280 బంగారు కుటుంబాలను ఇప్పటికే గుర్తించామని, వారికి అండగా నిలిచేందుకు 376 మంది వ్యక్తులు ముందుకు వచ్చారని మంత్రి నాదెండ్ల తెలిపారు. వీరు దాదాపు 3,289 మందిని దత్తత తీసుకున్నారని చెప్పారు. డేటా వెరిఫికేషన్ అనంతరం, వీరి సహాయంతో ఆ కుటుంబాలకు ఉపాధి, విద్యకు తోడ్పాటు, వ్యవసాయ సాగు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి వైద్య సహాయం వంటి అంశాల్లో సహాయం అందించడం జరుగుతుందన్నారు. త్వరలో తెనాలిలో మార్గదర్శకులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ యాక్షన్ ప్లాన్ తెనాలి నియోజకవర్గానికి ఒక రోడ్ మ్యాప్‌గా మారుతుందని మంత్రి నాదెండ్ల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, తెనాలి ఎమ్మార్వో గోపాలకృష్ణ, కొల్లిపర ఎమ్మార్వో జి. సిద్ధార్థ, తెనాలి ఎంపీడీవో దీప్తి, కొల్లిపర ఎంపీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పవనన్న స్వాగ్ నాకు చాలా ఇష్టం: మంత్రి లోకేశ్



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' సినిమాపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. "మా పవన్ అన్న సినిమా విడుదల సందర్భంగా చిత్ర నిర్మాణంలో పాలుపంచుకున్న బృందానికి అభినందనలు. పవర్ స్టార్ అభిమానుల్లాగే నేనూ సినిమా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఎదురుచూస్తున్నాను. పవనన్న, ఆయన సినిమాలు, స్వాగ్ నాకు చాలా చాలా ఇష్టం. పవర్ స్టార్ పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో 'హరిహర వీరమల్లు' అద్భుత విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని లోకేశ్ తెలిపారు.

# రాజీనామాకు ముందు.. ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి భవన్‌కు ధన్‌ఖడ్!




న్యూఢిల్లీ : అనూహ్యంగా ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగ్‌దీప్ ధన్‌ఖడ్ అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసిన విషయం తెలిసిందే. అయితే.. తన రాజీనామాకు ముందు ఆయన ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి వెళ్లినట్లు సమాచారం. సోమవారం రాత్రి ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించినట్లు తెలుస్తోంది. సోమవారం రాత్రి 9 గంటలకు ధన్‌ఖడ్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ అయ్యారని.. తన రాజీనామా లేఖను అందించారని సమాచారం. అరగంట తర్వాత తన రాజీనామా లేఖను 'ఎక్స్'లో ఆయన పోస్టు చేశారు. అయితే.. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా ఆయన రాష్ట్రపతి భవన్‌ను సందర్శించడం పలువురిని ఆశ్చర్యపరిచింది. ఎలాంటి ముందస్తు షెడ్యూల్ లేకుండా రాష్ట్రపతి కార్యాలయానికి ధన్‌ఖడ్ రావడంపై రాష్ట్రపతి కార్యాలయ సిబ్బంది మొదట గందరగోళానికి గురైనట్లు పలు మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. రాష్ట్రపతి భవన్‌ను సందర్శించే వారి షెడ్యూల్ చాలా రోజుల ముందుగానే సిద్ధమవుతుంది. అయితే.. ఒక సీనియర్ రాజ్యాంగ నేత ఎలాంటి అపాయింట్‌మెంట్ లేకుండా రాష్ట్రపతి భవన్‌లో కనిపించడం ఇటీవల ఇదే తొలిసారి కావొచ్చని పలువురు పేర్కొంటున్నారు. ఇక ధన్‌ఖడ్ రాకతో వెంటనే అప్రమత్తమైన రాష్ట్రపతి భవన్ సిబ్బంది.. చివరి నిమిషంలో వీరి భేటీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ఇక ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం హెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హెూంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ధన్‌ఖడ్ రాజీనామాతో కొత్త ఉప రాష్ట్రపతి వచ్చేవరకు ఇక రాజ్యసభను డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నడపనున్నారు.

**ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం**

ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నిక నిర్వహించడానికి ఈసీ సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీ ఎంపీలను సంప్రదిస్తోంది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టింది. అనారోగ్య కారణాలతో ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ ఇటీవల రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# పార్లమెంట్‌లో 'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు డేట్ ఫిక్స్



దిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్ ' అంశాలపై చర్చకు గ్రీన్ సిగ్నల్ పడింది. జులై 29న ఉభయసభల్లో దీనిపై సుదీర్ఘంగా చర్చ జరపనున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ ఏడాది ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్, పీఓకేలోని ఉగ్ర శిబిరాలే లక్ష్యంగా మెరుపుదాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంలో కీలక ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణలు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. అయితే, ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదే పదే ప్రకటించుకుంటున్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్ సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని పట్టుబడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈనేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు. ప్రస్తుతం ప్రధాని మోదీ విదేశీ పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జులై 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జులై 29న లోక్‌సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# బాపట్ల జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు సాగుపై నిషేధం.. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి

## -ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి: ఆదేశాలను ఉల్లంఘించే రైతులపై కఠిన చర్యలు



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 23: జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు సాగుపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది బ్లాక్ బర్లీ పంట సాగును పూర్తిగా నిషేధించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించే రైతులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బుధవారం బాపట్ల కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మురళి అధ్యక్షతన, మార్క్‌ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రైవేట్ బయ్యర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది కంపెనీల హామీలతో రైతులు అధికంగా బ్లాక్ బర్లీ సాగు చేశారని తెలిపారు. అయితే కొనుగోలు సమయంలో కొన్ని కంపెనీలు వెనకడుగు వేసిన నేపథ్యంలో, రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. గతంలో డిమాండ్‌కు మించి సాగు జరగడం వల్ల మార్కెట్‌లో ధరలు గణనీయంగా పడిపోయాయని, ఇది రైతుల ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపిందని ఆయన వివరించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో బ్లాక్ బర్లీ పంట సాగు చేయకూడదని, ఇది పూర్తిగా నిషేధితమని పునరుద్ఘాటించారు. నర్సరీలలోనూ బ్లాక్ బర్లీ నారు సాగు చేయటం నిషేధమని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరు సాగు చేస్తే, వ్యవసాయ శాఖ అధికారులు పంటను ధ్వంసం చేయడంతో పాటు నేరుగా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ, లాభదాయక పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే పండించిన బ్లాక్ బర్లీ పొగాకును రైతులు ప్రైవేట్ కంపెనీలకు విక్రయించవచ్చని కలెక్టర్ తెలిపారు. అయితే వర్షాల ప్రభావం నుంచి రైతులు పండించిన పొగాకు పంటను రక్షించుకోవాలని, తేమ శాతం 20% మించిన బేళ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావద్దని స్పష్టం చేశారు. రైతులు ఎటువంటి అపోహలకు లోను కాకుండా ప్రభుత్వంపై నమ్మకంతో ఉండాలని, ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ప్రతి రైతు పండించిన చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. పొగాకు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు.



# నరేంద్రవర్మ నిలబెట్టుకున్నారు ఇచ్చిన మాట....

## ఇక ఆడుకోండి మీకు నచ్చిన ఆట....



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 23: స్థానిక సరస్వతీ స్మారక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినుల కోరిక మేరకు మాటిచ్చిందే తరువాయి వెంటనే తన సొంత నిధులతో వ్యాయామ ఉపాధ్యాయురాలు (పి.ఈ.టీ) ని నియమించి తన గొప్ప మనసుని చాటుకున్నారు. నియోజ కవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. బాపట్ల పట్టణంలోని సరస్వతీ స్మారక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జూలై 10వ తేదిన జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థినిలు కొంత కాలంగా తమకు వ్యాయామ ఉపాధ్యాయురాలు కొరత ఉందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కు తెలియజేశారు. విద్యార్థినిల అభ్యర్థన మేరకు తాను వెంటనే స్పందించి ప్రభుత్వ నియామాకం జరిగే వరకూ తన సొంత ఖర్చుతో జీతం ఇచ్చి పీ.ఈ.టీ ని నియమిస్తానని భరోసా ఇచ్చారు. భరోసా ఇవ్వడమే కాకుండా వెంటనే పిఈటీ టిచర్ ని నియమించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పట్ల విద్యార్థినులు హర్షాతిరేకాలు వ్యక్తం చేయడంతో పాటు అతనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# తీర ప్రాంత గ్రామాల రైతులు ఆందోళన..

## ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సానుకూల స్పందన..



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 23: రైతుల పంట పొలాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు భరోసా ఇచ్చారు. కర్లపాలెం మండలంలో కట్టవాద పరిధిలో రైతుల ఆందోళన పై ఎమ్మెల్యే స్పందించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలను యుద్ధ ప్రాతిపదికను తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనికి సంబంధించి కొందరు దళిత నాయకులు ఎమ్మెల్యే ను కలిసి స్వయంగా ఈ విషయమై విన్నవించారు. కర్లపాలెం మండలం నర్రావారిపాలెం పంచాయితి కట్టావాద, నర్రావారిపాలెం, మర్రికట్టవ గ్రామాలల్లోని రైతులకు సుమారు 500 ఎకరాల సాగుభూమి కలిగియున్నారు. అక్కడి లిఫ్ట్ ద్వారా పంపింగ్ చేసుకొని పంట పొలాలు సాగు చేసుకుంటున్నారు. దశాబ్ద కాలం క్రితం రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఇటీవల ఆ ట్రాన్స్ఫర్ ను అధికారులు తొలగించిన విషయమై రైతుల్లో ఆందోళన వ్యక్తం అయింది. మూడు గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు ఇక్కడి పరిస్థితి మీద ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కు రైతులు వినతి పత్రాన్ని అందజేశారు.రైతుల పరిస్థితి పై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సానుకూలంగా స్పందించారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. పంట పొలాలకు నష్టం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులతో మాట్లాడారు. ఇందులో రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రైతులకు నష్టం జరిగే ఏ ఒక్క చర్యను కూడా సమర్థించబోమని వెల్లడించారు. నరేంద్ర వర్మ ఇచ్చిన భరోసాతో రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులను ఆదుకునే విధంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ స్పందించిన తీరు పట్ల ఆయా రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి... రెండు దేవాలయాల పునర్నిర్మాణానికి సిజిఎఫ్ నిధులు మంజూరు

## చిన్నగంజాం శ్రీ సీతారామ స్వామి ఆలయానికి రూ. 1,33,33,000

## గంగవరం శ్రీ భీమలింగేశ్వర ఆలయానికి రూ. 66,67,000: ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు


రాయల్ జర్నలిజం(పర్చూరు) జూలై 23: నియోజక వర్గంలో చిన్నగంజాం సీతారామస్వామి ఆలయం, ఇంకొల్లు మండలం గంగవరం భీమేశ్వరాలయం పునర్నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ 2 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు ఎండోమెంట్ కమిషనర్ కామన్ గుడ్ ఫండ్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో ఆలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీంతో చిన్నగంజాం మండల నాయకులు ఎమ్మెల్యే ఏలూరి ని కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిన్నగంజాం శ్రీ సీతారామ స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులకు రూ. 2,00,00,000 అంచనాలు రూపొందిస్తూ ప్రభుత్వానికి పంపారు.దీంతో ప్రభుత్వం సిజిఎఫ్ ఫండ్ కింద రూ. 1,33,33,000 మంజూరు చేసింది. అలాగే ఇంకోలు మండలం గంగవరం గ్రామంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణ పనుల రూ. 1,00,0 0,000 అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపగా రూ. 66,67,000 ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే చిన్నగంజాం శ్రీ సీతారామ స్వామి ఆలయం మోటమర్రి రామ సుబ్బా రావు ను ఆలయానికి సింగిల్ ట్రస్టీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



# హత్యాయత్నాం కేసులో ముద్దాయికి 4 సంవత్సరాల జైలు తో పాటు రూ.25000/- జరిమానా

## తీర్పు వెలువరించిన న్యాయమూర్తి ఎస్.పి.డి.వెన్నెల

రాయల్ జర్నలిజం(భట్టిప్రోలు) జూలై 23: 2017వ సంవత్సరంలో భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ పై హత్యాయత్నానికి పాల్పడిన కేసులోని నిందితుడు పడవల వెంకటేశ్వరరావు (50) కు 4 సంవత్సరాల జైలు శిక్ష, రూ.25000/- నగదు జరిమానా విధిస్తు రేపల్లె అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి ఎస్.పి.డి.వెన్నెల బుధవారం తీర్పు వెలువరించారు. వివరాలలోకి వెళితే ఫిర్యాది అయిన జక్కం రామకృష్ణ భట్టిప్రోలు లో ఆర్.కె జ్యూవెలరీ అను దుకాణాన్ని నడుపుతున్నాడు. 2017 సెప్టెంబర్ 11 న తన భార్యతో దుకాణం బయట ఉండగా భట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామంకు చెందిన నిందితుడు పడవల వెంకటేశ్వరరావు సైకిల్ పై వచ్చి ఫిర్యాది భార్యకు తగలగా, నీకు కళ్ళు కనిపించవా అని ఆమె అరవడంతో, ఆమెను చంపేస్తానని ముద్దాయి బెదిరించి తనతో పాటు తెచ్చుకున్న పదునైన చాకుతో ఆమె డొక్కలో, ఛాతి మీద పొడవగా బలమైన గాయాలైనవి. ఈ ఘటన పై ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు అప్పటి భట్టిప్రోలు ఎస్.ఐ ఇ.బాలనాగరెడ్డి, అప్పటి రేపల్లె రూరల్ సిఐ పివి ఆంజనేయులు పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ముద్దాయి నేరం చేసినట్లు నిర్ధారించి అరెస్ట్ చేసినారు. నిపుణుల నివేదికను పొందుపరచి సంబంధిత కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసినారు. రేపల్లె అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ జడ్జి కోర్టులో కేసు విచారణ ప్రారంభం అయినప్పటి నుండి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు వేమూరు సిఐ పి.వి. ఆంజనేయులు, భట్టిప్రోలు ఎస్.ఐ ఎమ్.శివయ్య ల పర్యవేక్షణలో కోర్టు విధులు నిర్వహించే హెడ్ కానిస్టేబుల్ లు కె.ఎలీషా బాబు సాక్షులకు సరైన రీతిలో సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి సకాలంలో కోర్టు వారి ఎదుట హాజరు పరిచారు. కోర్ట్ పిపి అనగాని శ్రీనివాసమూర్తి సరైన రీతిలో వాదించి ముద్దాయి పై మోపబడిన నేరాన్ని తగిన సాక్ష్యాదారాలతో నిరూపించగా రేపల్లె అసిస్టెంట్ సెషన్స్ కోర్ట్ న్యాయమూర్తి ఎస్.పి.డి.వెన్నెల పడవల వెంకటేశ్వరరావు కు 4 సంవత్సరాల జైలు శిక్ష, రూ.25000/- నగదు జరిమానా విధిస్తు తీర్పు వెలువరించారు.



# పౌరుషానికి, సాహసాలకు ప్రతీక ప్రకాశం టంగుటూరి ప్రకాశం:డివిఆర్ మూర్తి




రాయల్ జర్నలిజంటంగుటూరి: ఆంధ్రుల ధైర్య సాహసాలకు, పౌరుషానికి ప్రతీక ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం అని ఒంగోలు ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య డివిఆర్ మూర్తి అన్నారు. బుధవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భావనంలో ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ మరియు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆద్వర్యం లో స్మారక ఉపన్యాస' కార్యక్రమం సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమునకు ముఖ్య అతిదులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య డివిఆర్ మూర్తి ముఖ్య అతిదిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం చూపిన తెగువ జాతీయస్థాయిలో ఆంధ్రులకు ప్రత్యేక గుర్తింపును, కీర్తి ప్రతిష్టలను ఆర్జించి పెట్టింద న్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర అమోఘమైనదని, ఆయన త్యాగం నిరూపమానమైనదని, ఆయన సాహసం అవధులు లేనిదని వివరించారు. లక్షలు అర్జించినా,చివరకు దుర్భర దారిద్ర్యాన్ని ఆయన అనుభవించారని చెప్పారు.అర్ధ శతాబ్ది పాటు తెలుగు వారి రాజకీయాలను ఆయన శాసించారు. ఆయన జీవితం, వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శప్రాయం. ఈ కార్యక్రమంలో ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ అధ్యక్షులు టి మోహన్ రావు, కార్యదర్శి టంగుటూరి శ్రీరామ్, ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సి పాల్ డబ్ల్యూ ఏ జి కె మూర్తి, ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, రైస్ మిలర్స్ జిల్లా అధ్యక్షులు బి వి రత్న గుప్త, నాయకులు యూ వి రామారావు విశ్రాంత అధ్యాపకులు శాంతారామ్, బార్ అధ్యక్షులు అవినాష్, సీనియర్ సిటిజన్స్ సభ్యులు బందా బాబు, న్యాయవాదులు భానుప్రకాష్, కె.రవి బాబు, సీతారామాంజనేయులు, చలపతి రావు చిత్రకారుడు జి వి, మానం అప్పారావు, అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు గర్నెపూడి వెంకటేశ్వర్లు,అబ్దుల్ కలాం, ఇక్కుర్తి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



# బంగారు కుటుంబాలకు జీవనోపాదులు కల్పించడానికి బ్యాంకులు రుణాలు అందించాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 23: జిల్లాలో పి.4 కార్యక్రమం క్రింద బంగారుకుటుంబాలకు సహాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో పి.4 కార్యక్రమంపై అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పి.4 కార్యక్రమం క్రింద గుర్తించిన బంగారు కుటుంబాలకు ఏ విధంగా సహాయం చేయాలో సానుకూ లంగా సహాయం చేయడానికి అవసరమైన మార్గదర్శకులను గుర్తించాలని ఆయన చెప్పారు. గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి బంగారు కుటుంబాలను ఎంపిక చేయాలన్నారు. బంగారు కుటుంబా లకు జీవనోపాదులు కల్పించడానికి బ్యాంకు రుణాలు, గేదెలు, గొర్రెల పెంపకం తదితర కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన చెప్పారు. ఈనెల 25వ తేదీలోగా బంగారు కుటుంబాల వివరాలు మరియు మార్గదర్శకుల వివరాలను తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు చెప్పారు. బంగారు కుటుంబాలకు కావలసిన సౌకర్యాలను యాప్ లో నమోదు చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి అనంతరాజు, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, రేపల్లె రెవిన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు తాసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకంకు సంబంధించి ఆధార వెరిఫికేషన్లను పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 23: రెవిన్యూ శాఖ నిర్వహించే వివిధ అంశాలు, పనితీరును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచన చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో రెవెన్యూ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ పథకంకు సంబంధించి ఆధార వెరిఫికేషన్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. అన్నదాత సుఖీభవ కు సంబంధించిన ఆధార్ వెరిఫికేషన్, జాయింట్ ఎల్పిఎం సమస్యలు, వెబ్ లాండ్ లో మార్కులు చేర్పులను ఈనెల 25వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. రైతుల వద్ద నుంచి నీటి తీరువా వసూలు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఇండ్ల స్థలాల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి యొక్క దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ డివిజన్ అధికారులకు సూచించారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. ఇళ్ల స్థలాలకు వచ్చిన దరఖాస్తుల్లో ఎంతమందికి భూమి అందజేయగలరో,లేదో తగు వివరములను అందజేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో అనధికార కట్టడాల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు వాటిని క్రమబద్ధీకరణ చేయుటకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు.ప్రతి గ్రామంలో స్మశానవాటికల కొరకు స్థలాలను గుర్తించాలని, ప్రభుత్వ భూములు అందుబాటులో లేనియెడల ప్రైవేటు భూములను గుర్తించి, వాటికి చెల్లించే ధరలను నిర్ణయించి, ప్రతిపాదనలను అందజేయాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఏ ఒక్క గ్రామంలో కానీ, కాలనీలో కానీ స్మశాన వాటికలు లేవనే ఫిర్యాదులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ పి టి ఎస్ యాప్ కు సంబంధించి తాసిల్దార్లకు ఎంపీడీవోలకు లాగిన్లు ఇవ్వడమైనదని, అందులో కార్యాలయంలో జరిగే ప్రతి ఉత్తర ప్రత్యుత్తరములను, మంజూరు చేసిన ఉత్తర్వులు, ఎల్డిస్ చేయబడిన ఫైల్స్ ను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు రెవెన్యూ అంశాలపై రెవెన్యూ డివిజనల్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి రెవెన్యూ పనుల పురోగతిని పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రెవిన్యూ డివిజనల్ అధికారికి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనకరాజు, సిపిఓ షాలేమ్ రాజు, సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ లవన్న, మండల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకాలపై కేసులు నమోదు చేయాలి... గంగాధర్ గౌడ్

రాయల్ జర్నలిజం(బాపట్ల) జూలై 23: బాపట్లను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో మాదకద్రవ్య నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో, కళాశాలలో ఈగల్ టీం లను ఏర్పాటు చేసి మాదక ద్రవ్య వినియోగం వలన కలిగే నష్టాలను గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. జిల్లాలో నిషేధిత మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకాలపై కేసులు నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీటిని వినియోగిస్తున్నారని అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావడం వలన వారు వ్యక్తిగతంగా నష్టపోవడంతో పాటు సమాజంలోనూ తీవ్రమైన దుష్పరిణామాలు, ఇబ్బందులు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు రాష్ట్రస్థాయిలోను, జిల్లా స్థాయిలోను పోలీసులను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిషేధిత మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై సమస్యాత్మక ప్రాంతాల్లోనూ, విద్యాసంస్థల్లోనూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లోనూ,కళాశాలలోనూ,ఉన్నత విద్యా సంస్థల్లోనూ విద్యార్థులు ఆకర్షణలకు గురై మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా నిరంతరం అవగాహన, పర్యవేక్షణ కోసం పోలీస్ శాఖ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లోనూ, పంచాయతీ, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులతోను ఈగల్ క్లబ్ లను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలపై యువతకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగించేలా విద్యాసంస్థల్లో ఫ్లాష్ మాబ్లు, ర్యాలీలు వివిధ రకాల పోటీలు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఇతర ప్రాంతాల్లోనూ మత్తు పదార్థాలు బస్సులలో రవాణా జరగకుండా రవాణా శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాలను విక్రయించే వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు విద్యాసంస్థల నిర్వాహకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అవసరమైన సహకారాన్ని అందించాలన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని డి ఎడిక్షన్ సెంటర్లో చికిత్సతో పాటు, అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. పాఠశాలల్లో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి ఏ రూపంలో ఉన్న అది ఎక్కడి నుండి వస్తున్నది, దానిని నిర్మూలించే ఉద్దేశంతో ఈగల్ అనే ఆపరేషన్ సంస్థను రాష్ట్ర పోలీస్ శాఖ ఏర్పాటు చేసిందని క్రైమ్ డి.ఎస్.పి జగదీష్ నాయక్ తెలిపారు. దీనికి అధికారులు అందరూ సహకరించాలని ఆయన కోరారు. అందరి సహకారంతో జిల్లాలో 2022 నుండి 2025 సంవత్సరం వరకు మొత్తం 73 కేసులు నమోదు చేయడమైనదని తెలిపారు. జిల్లాలో 64 మంది గంజాయి సరఫరా చేసేవాళ్లు, 275 మంది గంజాయిని అమ్మే వాళ్ళుగా గుర్తించడమైనదని తెలిపారు. గంజాయి ముఖ్యంగా ఒరిస్సా, అల్లూరి సీతారామరాజు జిల్లా, రామచంద్రాపురం నుండి జిల్లాకు వస్తుందని ఆయన తెలిపారు. బాపట్ల జిల్లాలో గంజాయి సరఫరా, అమ్మే వాళ్ళు స్టువర్ట్ పురం, చీరాల ప్రాంతంలో ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా నుండి జాతీయ రహదారి 16 వెళుతుందని, జాతీయ రహదారిపై మార్టూరు వద్ద ఉన్న టోల్ ప్లాజా దగ్గర నిరంతరం తనిఖీలు చేస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో 14 యాంటీ గంజాయి టీంలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గంజాయి రవాణాను పట్టుకోవడం జరుగుతుందని జిల్లాలో ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల్లో 38 మందిని పదేపదే నేరం చేసేవారిగా గుర్తించడమైనదని అన్నారు. పాఠశాలలో ఈగల్ ఆపరేషన్ సేవ్ జోన్ క్రింద ఈగల్ క్లబ్ టీంలు ఏర్పాటు చేసి, పాఠశాల సమీపంలో 100 మీటర్ల దూరంలో టీ షాపులు,సిగరెట్ షాపులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టీ షాపుల్లో సిగరెట్ షాపుల్లో, గంజాయి చాక్లెట్ రూపంలో ఉన్నాయా లేదా అని చూడాలన్నారు. ఇప్పటివరకు 451 చలానాలు కట్టించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలలో ఏమైనా ఇండ్లు ఖాళీగా, వదిలివేసి ఉంటే అక్కడ లైట్లు, సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేయాలని, అటువంటి ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ క్రైమ్ తెలిపారు. డ్రగ్స్ హాట్ స్పాట్లను గుర్తించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు వచ్చే రైళ్లు కూడా తనిఖీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎక్కడైనా గంజాయి అమ్ముతున్న, కొంటున్న సదరు వ్యక్తుల వివరాలను 1972 టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయాలని ఆయన తెలిపారు. అట్లు తెలిపిన వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని అన్నారు. మాదకద్రవ్యా నివారణ కమిటీ సభ్యులు మాదకద్రవ్యాల వినియోగ నివారణపై వారు చేపట్టిన చర్యలను, అవగాహన కార్యక్రమాలను, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ కు వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడినవారు మెడికల్ షాపులో దొరికే సిట్రజిన్ వంటి మందులను ఎక్కువ మోతాదులో తీసుకుంటున్నారని అధికారులు జిల్లా రెవెన్యూ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఎక్కువ మోతాదులో మందులను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అధికారికి బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, పోర్టు అధికారి బివిఎం మూర్తి, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ అధికారి రాజ్ దేబోరా, వికలాంగుల సంక్షేమ అధికారి సువార్త, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, షాడో స్వచ్ఛంద సంస్థ ఎన్జీవో రాజా సాల్మన్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ : జగదీప్ ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఎన్నికల సంఘం బిజీ అయిపోయింది. ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి పదవి ఖాళీకాగానే రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఆ మేరకు ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఈసీ కసరత్తు చేస్తోంది.అనారోగ్య కారణాలతో తాను ఉపరాష్ట్రపతి పదవి నుంచి తప్పుకుంటున్నానని పేర్కొంటూ జగదీప్ ధన్‌కడ్ సోమవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన రాజీనామా పంపారు. రాష్ట్రపతి నిన్న ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపారు. అనంతరం కేంద్ర హోంశాఖకు పంపారు. కేంద్ర హోంశాఖ ఉపరాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన విషయాన్ని పార్లమెంట్ ఉభయసభలకు సభాధ్యక్షుల ద్వారా తెలియజేసింది.

# దుబాయ్‌ని చూస్తుంటే నాకు అసూయ వేస్తుంది: సీఎం చంద్రబాబు

విజయవాడ: ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్.. ఆ దేశాన్ని చూస్తుంటే తనకు అసూయ వేస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… "దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం.సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తున్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. అక్కడి జనాభాలో 40శాతం మంది భారతీయులే. 1991లో ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారింది. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి. వికసిత్ భారత్ ద్వారా 2047 నాటికి ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం,



సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం" అని తెలిపారు.

**మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే..**

"కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్టనర్‌షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్‌లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని కోరాం. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఆరోగ్య రంగంలోనూ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత నగరంగా అమరావతిని నిర్మిస్తాం. ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉంది" అని సీఎం వివరించారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు.దేశానికి ఏపీ ఈస్ట్రన్ ఫుడ్ కారిడార్‌గా, మెరైన్ ఎక్స్‌పోర్టర్‌గా ఉందని మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆక్వా ఉత్పత్తులతో పాటు పండ్ల ఎగుమతుల్లోనూ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. ఏపీలో 9 మెగా ఫుడ్ పార్కులతో ఫుడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా ఉందన్నారు. "ఏపీలో మూడు పారిశ్రామిక కారిడార్లు, 6 పోర్టులు ఉన్నాయి. విస్తృత మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా 21 రోజుల్లోనే అనుమతులు ఇస్తున్నాం. 38 మిలియన్ల మంది నైపుణ్యమున్న మానవ వనరులున్నాయి. యూఏఈకి ఏపీ నమ్మకమైన భాగస్వామిగా ఉంటుంది"అని అన్నారు.

# ప్రజా సేవకూ క్యూఆర్ కోడ్.. ఎమ్మెల్యే ఐడియా అదిరింది, హ్యాట్సాప్ చెప్పాల్సిందే

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ప్రజల సమస్యల పరిష్కారానికి వినూత్నంగా క్యూఆర్ కోడ్ ఆధారిత ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఇకపై ప్రజలు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. ఈ పోర్టల్ ద్వారా పేరు, గ్రామం, సమస్య వివరాలతో పాటు అవసరమైన పత్రాలను కూడా అప్‌లోడ్ చేయవచ్చు. దరఖాస్తులను పర్యవేక్షించేందుకు 24 మందితో కూడిన కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేశారు.ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు ఎమ్మెల్యేల ఇళ్లు లేదా కార్యాలయాల వద్ద గంటల తరబడి క్యూ కట్టడం సర్వసాధారణం. ఎమ్మెల్యే ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలియక, ఉదయాన్నే వచ్చి వేచి చూసినా ఒక్కోసారి కలిసే అవకాశం లభించదు. ఈ నిరీక్షణకు, ప్రజల ఇబ్బందులకు ముగింపు పలకాలని సంకల్పించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు ఒక వినూత్న పరిష్కారాన్ని ముందుకు తెచ్చారు. కేవలం ఒక క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు తమ సమస్యలను ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేసేలా ఒక ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ నూతన విధానం ద్వారా ప్రజలు తమ మొబైల్ ఫోన్‌లోని క్యూఆర్ కోడ్ స్కానర్‌తో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అతికించిన కోడ్‌ను లేదా వాట్సాప్ గ్రూపుల ద్వారా పంపే పీడీఎఫ్‌లోని కోడ్‌ను స్కాన్ చేయగానే పోర్టల్ తెరుచుకుంటుంది. అందులో దరఖాస్తుదారులు తమ పేరు, ఊరు వంటి ప్రాథమిక వివరాలతో పాటు ఎదుర్కొంటున్న సమస్యను స్పష్టంగా వివరించవచ్చు. అంతేకాదు, సమస్యకు సంబంధించిన పత్రాలను కూడా సులభంగా అప్‌లోడ్ చేసి దరఖాస్తును సమర్పించవచ్చు. ఇలా దరఖాస్తు చేసిన ఫిర్యాదులను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎక్కడున్నా వెంటనే పరిశీలించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తారు.ఈ ఫిర్యాదుల పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు, ప్రజల సందేహాలను నివృత్తి చేసేందుకు ఎమ్మెల్యే ఒక ప్రత్యేక కాల్ సెంటర్‌ను కూడా నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే ఈ కాల్ సెంటర్‌లో మండలానికి ముగ్గురు చొప్పున మొత్తం 24 మంది సిబ్బంది పనిచేస్తారు. వీరు దరఖాస్తుల స్థితిని పర్యవేక్షిస్తూ, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేస్తారు. మంగళవారం లాంఛనంగా ప్రారంభించిన ఈ నూతన విధానానికి అనూహ్య స్పందన లభించింది. మొదటిరోజే సుమారు 160 మంది వివిధ సమస్యలపై ఈ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఇది సాంకేతికతను ఉపయోగించుకొని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో

## సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికలపై మరో అప్డేట్..

### కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు




హైదరాబాద్: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం వేగంగా అడుగులు వేస్తోంది. సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో కలెక్టర్లకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా స్థాయి ప్రణాళికలు, బ్యాలెట్ పెట్టెలు, సిబ్బంది వివరాలు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సూచనలు ఇచ్చింది. కొత్త పంచాయతీలకు ఓటర్ల జాబితా తయారీ ప్రారంభమైంది. త్వరలోనే నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం వేగంగా అడుగులు వేస్తోంది. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సెప్టెంబర్ 30, 2025 నాటికి ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను కీలక ఆదేశాలు జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే సమగ్ర జిల్లా స్థాయి ప్రణాళికలను సిద్ధం చేయాలని SEC కలెక్టర్లను ఆదేశించింది. ముఖ్యంగా బ్యాలెట్ పెట్టెలు, పోలింగ్ సిబ్బంది, ఇతర వనరుల గురించిన సమాచారాన్ని నిర్ణీత నమూనాలో పంపాలని సూచించింది.ఎన్నికలను ఎన్ని దశల్లో నిర్వహించాలనే దానిపై తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కూడా కోరింది. ఒక మండలంలోని అన్ని పంచాయతీల ఎన్నికలు ఒకే దశలో ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మరో ఉత్తర్వులో.. నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో పలు గ్రామాలు విలీనమైనందున, కొత్తగా పోలింగ్ కేంద్రాలను రూపొందించి తమకు సమాచారం ఇవ్వాలని కలెక్టర్లకు సూచించింది. ఇది ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడానికి అవసరమని పేర్కొంది.ఇదిలా ఉండగా, కొత్త పంచాయతీలు, వార్డుల ఏర్పాటు నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలకు అనుగుణంగా పంచాయతీల వారీగా ఓటర్ల నూతన జాబితా తయారీ మంగళవారం ప్రారంభమైంది. శాసనసభ నియోజకవర్గాలవారీగా ఓటర్ల జాబితాను పోలుస్తూ, వార్డులు, గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాను పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో నమోదు చేయడం ప్రారంభించారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు పలుమార్లు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలను సకాలంలో నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలోనే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల సన్నాహాలను వేగవంతం చేసింది. అదే సమయంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రస్తుతం ఈ బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండగా.. ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఈ ఆర్డినెన్స్ గవర్నర్ వద్దకు చేరగా.. దానిపై న్యాయ సలహా కోరారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే ఛాన్సుంది.

## తెలంగాణ ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

హైదరాబాద్: తెలంగాణలో ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్. ఆధార్ అప్‌డేట్‌ల కోసం ఇక నుంచి ఆధార్ సెంటర్లలో క్యూ కట్టాల్సిన పనిలేదు. తపాలా శాఖ, ఇంటర్ బోర్డు, %ఖ×ణూ×% సంయుక్తంగా జూనియర్ కళాశాలల్లోనే ఆధార్ మేళాలు నిర్వహిస్తున్నాయి. మంగళవారం కాచిగూడ కళాశాలలో ప్రారంభమైన ఈ శిబిరాలు అన్ని జూనియర్ కళాశాలల్లోనూ కొనసాగుతాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు తమ ఆధార్ వివరాలను నవీకరించుకోవచ్చు లేదా కొత్తవి పొందవచ్చు. ఇది విద్యార్థులకు సమయం, డబ్బు ఆదా చేస్తుందని అధికారులు తెలిపారు.తెలంగాణలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు గుడ్‌న్యూస్. ఇక ఆధార్ అప్డేట్ కోసం ఇబ్బందులు పడాల్సిన పనిలేదు. ప్రస్తుతం ఆధార్ కార్డ్ అప్డేట్ చేసుకోవాలంటే ఆధార్ సెంటర్లకు వెళ్లాల్సి ఉంటుంది. అక్కడ భారీ క్యూలైన్ల వల్ల ఇబ్బందులు పడుతుంటారు. ఇక నుంచి ఆ టెన్షన్ అవసరం లేదు. కాలేజీ ఆవరణలోనే ఆధార్ కార్డ్ అప్డేట్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో విద్యార్థుల కోసం తపాలా శాఖ ఆధ్వర్యంలో కాలేజీల్లో ఆధార్ మేళాలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ బోర్డు, ఉడాయ్ , తపాలా శాఖల సంయుక్త భాగస్వామ్యంతో జూనియర్ కళాశాలల్లో ఈ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులు తమ ఆధార్ కార్డు వివరాలను నవీకరించుకోవడానికి లేదా కొత్త ఆధార్‌కార్డులను పొందడానికి ఈ అవకాశం కల్పిస్తున్నారు.మంగళవారం హైదరాబాద్ కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్యేక ఆధార్ మేళా ప్రారంభమైంది. తపాలా శాఖ, హైదరాబాద్ సౌత్ ఈస్ట్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ జి. హైమావతి ఈ వివరాలను వెల్లడించారు. ప్రతి జూనియర్ కళాశాలలో కూడా ఈ శిబిరాలు కొనసాగుతాయని ఆమె తెలిపారు. విద్యార్థులు మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఇది ఆధార్ సంబంధిత పనుల కోసం బయట ఎక్కువ డబ్బు ఖర్చు చేయకుండా, సమయాన్ని ఆదా చేయడానికి విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.తపాలా శాఖ అధికారులు త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఆధార్ నమోదు శిబిరాలను ప్రారంభించేందుకు విద్యాశాఖ అధికారులతో చర్చలు జరుపుతున్నారు. తొలుత పదో తరగతి విద్యార్థుల ఆధార్‌ను నవీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ తర్వాత దశలవారీగా ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఆధార్ నమోదు, నవీకరణ ప్రక్రియ చేపట్టనున్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో మూడు, నాలుగు రోజుల పాటు శిబిరాలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు జి.హైమావతి వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులోకి రావడమే కాకుండా, విద్యా సంబంధిత కార్యకలాపాలకు ఆధార్ అనుసంధానం మరింత సులభతరం అవుతుంది. ఆధార్ కార్డు అనేది ప్రభుత్వ పథకాలు, స్కాలర్‌షిప్‌లు, ఇతర ప్రయోజనాలను పొందడానికి కీలకమైన పత్రం కాబట్టి, ఇది విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

## తిరుమలలో ఇకపై ఈ భక్తులకు గదులు ఇవ్వరు.. ఆ విధానాన్ని రద్దు చేసిన టీటీడీ



అమరావతి :తిరుమలలో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు ఉన్నవారికి సిఫారసు లేఖలతో గదులు ఇవ్వడాన్ని టీటీడీ రద్దు చేసింది. ఇకపై తిరుపతిలోనే టోకెన్లు పొందిన భక్తులు నేరుగా దర్శనానికి వెళ్లాలి. భక్తుల సౌకర్యార్థం వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం, విశ్రాంతి కేంద్రాల ఏర్పాటుకు టీటీడీ నిర్ణయించింది. ఆలయాల నిర్మాణానికి నిధులు, వేద పారాయణదారులకు భృతి, కాంట్రాక్ట్ డ్రైవర్ల క్రమబద్ధీకరణ వంటి పలు నిర్ణయాలను పాలకమండలి సమావేశంలో తీసుకున్నారు.తిరుపతిలో స్లాటెడ్ సర్వదర్శనం (%ూణ%) టోకెన్లు ఉన్నవారికి తిరుమలలో సిఫారసు లేఖలతో గదులు ఇవ్వడం ఇకపై కుదరదు. టీటీడీ ఈ విధానాన్ని రద్దు చేసింది.. %ూణ% టోకెన్లు ఉన్న భక్తులు తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్‌లలో టోకెన్లు పొందుతారు.. వీరు నేరుగా దర్శనానికి వెళ్లాల్సి ఉంటుంది. కాకపోతే కొంతమంది భక్తులు ముందుగానే తిరుమలకు వచ్చి సిఫారసు లేఖలతో గదులు పొందుతున్నారు.. ఇలాంటి వారి సంఖ్య పెరగడంతో మిగతా భక్తులకు ఇబ్బంది అవుతోంది. అందుకే టీటీడీ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారి దర్శనం కోసం రూ.300 టికెట్లు ఉన్న సుదూర ప్రాంతాల భక్తులకు మాత్రమే సిఫారసు లేఖలపై గదులు ఇస్తారు. శ్రీవాణి టికెట్లు పొందిన భక్తులు రెండు మూడు గదులు తీసుకుంటున్నారని గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి మాత్రమే గదులు కేటాయిస్తారు.'తిరుమలలో రోజురోజుకు పెరుగుతున్న శ్రీవారి భక్తుల రద్దీకి అనుగుణంగా భవిష్యత్ అవసరాల దృష్ట్యా వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మించేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయం. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాల్లో అన్ని వసతులతో విశ్రాంతి కేంద్రాలు (లాంజ్ లు) ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని నిర్ణయం. అలిపిరి, శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా మౌలిక వసతులు, లైటింగ్, భద్రత, ఆధ్యాత్మిక ఆహ్లాదకర వాతవరణం పెంపొందించేందుకు నిర్ణయం. తిరుమలలోని శిలాతోరణం, చక్రతీర్థం ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ మరియు డీపీఆర్ రూపొందించాలని నిర్ణయం' అన్నారు.'ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు, వివిధ దేశాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి నిపుణుల కమిటీ నివేదిక సమర్పించింది. దీనిపై టీటీడీ ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేసి సదరు కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయం. శ్రీవారిసేవను మరింత విస్తృత పరిచి భక్తులకు స్వచ్ఛంద సేవను మరింత పటిష్టంగా అమలు చేసేందుకు 4 కోఆర్డినేటర్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపాదికన భర్తీ చేసేందుకు ఆమోదం. శ్రీవారి భక్తులు సైబర్ మోసాలకు గురికాకుండా నియంత్రించేందుకు సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదం. తిరుమలలోని కళ్యాణకట్టలో భక్తులు తలనీలాలు సమర్పించేందుకు మరింత మెరుగైన సౌకర్యాలతో పాటు పారిశుద్ధ్యం, భద్రతను పెంపొందించేందుకు నిపుణులను సంప్రదించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నిర్ణయం. తిరుమలలో పరిపాలన సౌలభ్యం కోసం అన్ని విభాగాలు ఒకచోట కేంద్రీకృతమయ్యేలా నూతన పరిపాలన భవనం నిర్మాణానికి ఆమోదం. అదేవిధంగా తిరుమలలో పాత బడిన హెచ్వీడీసీలోని ఆరు బ్లాకులు, బాలాజీ విశ్రాంతి గృహం, ఆంప్రో గెస్ట్ హౌస్, అన్నపూర్ణ క్యాంటీన్, కళ్యాణి సత్రాలను ఐఐటీ నిపుణుల సూచన మేరకు తొలగించాలని నిర్ణయం. పదకవితా పితామహుడు అన్నమయ్య జన్మించిన తాళ్లపాకలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం నిపుణులతో కార్యాచరణ ప్రణాళిక రూపొందిచాలని నిర్ణయం' తీసుకున్నట్లు తెలిపారు.'సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నిర్మించిన 320 ఆలయాలకు రూ.79.82 లక్షలతో మైక్ సెట్లను ఉచితంగా అందించాలని నిర్ణయం. ఒక్కొక్క మైక్ సెట్ ఖర్చు రూ.25 వేలు. వేద పరిరక్షణలో భాగంగా నిరుద్యోగులైన వేద పారాయణదారులకు దేవదాయశాఖ ద్వారా నిరుద్యోగ భృతిని చెల్లించేందుకు రూ.2.16 కోట్ల టీటీడీ నిధులు మంజూరుకు ఆమోదం. రాష్ట్ర దేవాదాయశాఖ సూచనల మేరకు శ్రీవాణి ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన ప్రాంతాల్లో నిర్మించే శ్రీవారి ఆలయాలు, భజన మందిరాలకు నిధులు చెల్లించేందుకు మూడు కేటగిరీలుగా విభజన. మూడు కేటగిరీల్లో రూ.10 లక్షలు, రూ.15 లక్షలు, రూ.20 లక్షలుగా నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటి వరకు ఒకే కేటగిరీ కింద రూ.10 లక్షలు చెల్లించే విధానంలో మార్పు. ఏపీ హైకోర్టు తీర్పు మేరకు టీటీడీలో కాంట్రాక్ట్ డ్రైవర్లుగా పని చేస్తున్న 142 మందిని క్రమబద్ధీకరించేందుకు ఆమోదిస్తూ ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయం' అన్నారు.

## ఏపీలో వారందరికి పింఛన్‌లు కట్.. అబ్బో చాలామంది ఉన్నారే, ఈ విషయం తెలుసుకోండి!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకంలో కీలక మార్పులు చేస్తోంది. దివ్యాంగుల పింఛన్లలో అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్లు పొందుతున్న వారిని గుర్తించి, పింఛన్లు రద్దు చేయనున్నారు. అర్హులైన దివ్యాంగులకు మాత్రమే పింఛన్లు అందుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు, కొన్ని పురపాలక సంఘాల్లో ప్రత్యేక అధికారుల పాలనను పొడిగించారు. ఎన్నికలు జరిగే వరకు ఈ పాలన కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంటోంది. అర్హత లేకున్నా దివ్యాంగుల కోటాలో పింఛన్లు పొందుతున్న 1.08 లక్షల మందికి ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. వీరు సమర్పించిన బోగస్ సదరం సర్టిఫికెట్లను రద్దు చేయనున్నారు. అంతేకాదు, వారి పింఛన్లను కూడా తొలగించనున్నారు. ప్రభుత్వం వైద్య బృందాలతో తనిఖీలు చేస్తోంది. వైకల్యం శాతం మారిన వారికి కొత్త సదరం సర్టిఫికెట్లు ఇస్తారు. ఈ నెల 25 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల్లో కొత్త సర్టిఫికెట్లు అందుబాటులో ఉంటాయి. వీటిని లబ్ధిదారులకు ఉచితంగా ఇస్తారు.ఏపీ ప్రభుత్వం పింఛను కోసం 40 శాతం వైకల్యం ఉండాలని చెప్పింది. తనిఖీల్లో తక్కువ వైకల్యం ఉన్నవారికి అసెస్‌మెంట్ రిపోర్టు ఇస్తారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖకు, గ్రామ, వార్డు సచివాలయాల శాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వైద్యులు నిర్ధారించిన వైకల్యశాతంతో కూడిన సదరం ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో ఉండనున్నాయి. ఉచితంగానే వీటిని లబ్ధిదారులకు అందించనున్నారని ప్రభుత్వం తెలిపింది. తనిఖీల్లో అర్హత లేని వారి పింఛన్లు రద్దు కానున్నాయి. అర్హులైన దివ్యాంగులకు మాత్రమే పింఛన్లు అందుతాయి.మరోవైపు రాష్ట్రంలోని పది పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించారు. ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక పాలన కొనసాగుతుందని పురపాలక శాఖ తెలిపింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమదాలవలస, నరసరావుపేట, పొన్నూరు, కందుకూరు, కావలి, వైఎస్సార్ తాడిగడప పురపాలక సంఘాల్లో ప్రత్యేక అధికారుల పదవీకాలం గతంలోనే ముగిసింది. అలాగే చింతలపూడి, పొదిలి, అల్లూరు, బి.కొత్తకోట నగర పంచాయతీల్లో కూడా ప్రత్యేక అధికారుల పదవీకాలం పూర్తయింది. ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక పాలన కొనసాగుతుంది" అని పురపాలక శాఖ స్పష్టం చేసింది. గత రెండు నెలల్లో వివిధ తేదీల్లో పదవీకాలం ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ఏపీలో వారందరికి పండగే.. ఇకపై స్టాంపు డ్యూటీ 1శాతం కడితే చాలు, ఉత్తర్వులు జారీ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థిరాస్తి రంగానికి ఊతమిచ్చేందుకు స్టాంప్ డ్యూటీని తగ్గించింది. డెవలప్‌మెంట్ అగ్రిమెంట్, సేల్ కం జీపీఏ కింద చెల్లించే స్టాంపు డ్యూటీని 4% నుంచి 1%కి తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం ద్వారా స్థిరాస్తి రంగంలో ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. నరెడ్కో, క్రెడాయ్ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల నిర్మాణదారులకు, కొనుగోలుదారులకు వెసులుబాటు కలుగుతుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టాంప్ డ్యూటీకి సంబంధించి ఓ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. స్థిరాస్తి రంగానికి ఊతమిచ్చేలా.. డెవలప్‌మెంట్ అగ్రిమెంట్, సేల్ కం జీపీఏ కింద చెల్లించాల్సిన స్టాంపు డ్యూటీని 4శాతం నుంచి 1శాతానికి తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం హయాంలో ఈ స్టాంపు డ్యూటీని పెంచారు.. ఈ నిర్ణయం వల్ల స్థిరాస్తి రంగంలో ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అయితే స్థిరాస్థి వ్యాపారంలో.. భూ యజమానులు, బిల్డర్ల మధ్య జరిగే ఒప్పందాల ప్రకారం స్టాంపు డ్యూటీ 1శాతం నుంచి 4శాతం వరకు ఉండేది. అలాగే ఆస్తి విలువను బట్టి సేల్ కం జీపీఏ విధానంలో 5శాతం వరకు స్టాంపు డ్యూటీ చెల్లించాల్సి వచ్చేది.గత ప్రభుత్వం 2021లో ఓ ఉత్తర్వు ఇచ్చింది.. దీని ప్రకారం వసూళ్లు జరుగుతున్నాయి. ఈ విధానం వల్ల తమకు ఆర్థిక భారం పెరిగిందని నరెడ్కో, క్రెడాయ్ ఏపీ ప్రభుత్వానికి రిక్వెస్ట్ చేశాయి.. స్టాంప్ డ్యూటీ తగ్గించాలని కోరడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.. స్టాంపు డ్యూటీని తగ్గించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి స్టాంపు డ్యూటీ తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం స్టాంపు డ్యూటీ తగ్గించడంతో నిర్మాణదారులకు, ప్లాట్లు కొనుగోలు చేసేవారికి ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుంది అంటున్నారు. అలాగే స్టాంప్ డ్యూటీ తగ్గించడంతో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు పెరుగుతాయని భావిస్తున్నారు. స్థానిక సంస్థలకు స్టాంప్ రెవెన్యూ శాఖ ద్వారా జరిగే భూ వినియోగ మార్పిడి (నాలా) అనుమతుల జారీ బాధ్యతను అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఇదిలా ఉంటే.. ఇటీవల ఏపీ ప్రభుత్వం ఇళ్లు, భవనాలు నిర్మించుకునే వారి కోసం కొత్తగా స్వీయ ధ్రువీకరణ పథకాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ విధానంతో ఇళ్లు, భవనాలకు వెంటనే అనుమతులు లభిస్తాయి.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో ఏటా 40 వేల ఇళ్లు, భవన నిర్మాణాలకు అనుమతులు తీసుకుంటున్నారు. వీటిలో 100 నుంచి 200 చదరపు గజాల్లోపు స్థలాల్లో పేదలు, మధ్యతరగతి వారు నిర్మించుకునే ఇళ్లే 80శాతం వరకు ఉన్నాయి. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్థిరాస్తి రంగానికి సానుకూలంగా ఉంది.

# కొలనులో తవ్వుతుండగా మెరుస్తూ ఏదో కనిపించింది.. తవ్వి తీయగా స్టన్



అమరావతి : భారత దేశం ఆధ్యాత్మికతకు నిలయం. అందుకే దీనిని వేదభూమి అంటారు. దీనిని రుజువు చేస్తూ పలు చోట్ల తవ్వకాల్లోనో, దేవతా విగ్రహాలు, నదీ ప్రవాహాల్లోనో దేవతా విగ్రహాలు బయటపడతూనే ఉన్నాయి. వందల ఏళ్ళనాటి విగ్రహాలు చెక్కుచెదరకుండా భూమిలో నిక్షిప్తమై ఉన్న విగ్రహాలు సమయం వచ్చిందన్నట్టుగా బయల్పడుతున్నాయి. రెండు రోజుల్లో శ్రావణమాసం రాబోతోంది. ఈ సందర్భంలో ఉత్తర ప్రదేశ్‌లో అద్భుత ఘటన చోటుచేసుకుంది. కొలను తవ్వుతుండగా పంచముఖి శివలింగం బయట పడింది. ఈ శివలింగం చాలా పురాతనమైనదని చెబుతున్నారు. శివలింగం బయటపడిన విషయం తెలుసుకొని స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. తవ్వకాల్లో శివలింగం బయటపడటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. యూపీలోని బదాయూ జిల్లా దాతాగంజ్ తహసీలు పరిధి సరాయ్ పిపరియా గ్రామంలో మంగళవారం కొలను తవ్వుతుండగా ఈ పంచముఖి శివలింగం బయటపడింది. ఇది దాదాపు 300 ఏళ్ల కిందటిది కావొచ్చని స్థానిక బ్రహ్మదేవ్ ఆలయ పూజారి మహంత్ పరమాత్మా దాస్ మహారాజ్ తెలిపారు. ఇక, ఈ విషయం చుట్టుపక్కల గ్రామాల వారికి తెలియడంతో పంచముఖి శివలింగాన్ని చూసేందుకు పోటెత్తారు. కొలను తవ్వకం సమయంలో అక్కడే ఉన్న నర్మదా బచావో ఆందోళన్ కార్యకర్త, పర్యావరణవేత్త శిప్రా పాఠక్ మాట్లాడుతూ%లా% తన 13 ఎకరాల స్థలంలో తామరు కొలను ఏర్పాటుకు ఈ తవ్వకాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ స్థలంలోనే పంచతత్వ పాఠశాల పేరిట ఆమె నర్సరీని కూడా పెంచుతున్నారు. తన ఫౌండేషన్ ద్వారా యేటా 5 లక్షల మొక్కల పంపిణీ లక్ష్యంగా పెట్టుకొన్న పాఠక్ శివలింగం ఆవిర్భావాన్ని భగవదనుగ్రహంగా పేర్కొన్నారు. కాగా, శివలింగం పరిశీలనకు పురావస్తుశాఖ అధికారులకు సమాచారమిస్తామని దాతాగంజ్ సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ధర్మేంద్ర కుమార్ సింగ్ వెల్లడించారు.

# బ్రీత్ ఎనలైజర్ టెస్టులో అడ్డంగా బుక్కై, ఆర్టీసీ డ్రైవర్..!

## తాగకుండానే రీడింగ్ అమాంతంగ..



రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ట్రాఫిక్ పోలీసులు నిలబడి ఉండటం మనం తరచుగా చూస్తూనే ఉంటాం..ప్రమాదాలను నివారించేందుకు గానూ వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్ టెస్టులు చేస్తుంటారు. ఇది డ్రైవర్ తాగి ఉన్నాడా లేదా అని చూపిస్తుంది. తనిఖీల సమయంలో మద్యం సేవించి వాహనం నడిపే వారికి జరిమానా విధిస్తారు. కానీ, ఎవరైనా మద్యం సేవించకపోయినా వారికి టెస్టులో పాజిటివ్ వస్తే ఎలా ఉంటుంది..? సరిగ్గా అలాంటి సంఘటనే ఎదురైంది ఒక ఆర్టీ డ్రైవర్ విషయంలో..ట్రాఫిక్ పోలీసులు పరీక్ష కోసం అతన్ని ఆపినప్పుడు అక్కడ కొంతమంది మద్యం సేవించకపోయినా పాజిటివ్‌గా వచ్చింది. దానికి ఏంటో తెలిసిన తరువాత అంతా నోరెళ్లబెట్టారు..లాంటి మద్యం తాగకుండానే బ్రీత్ ఎనలైజర్ టెస్టులో అడ్డంగా బుక్కయ్యాడు ఒక ఆర్టీసీ డ్రైవర్. %ఖూ=జ% డ్రైవర్లను ట్రాఫిక్ పోలీసులు తనిఖీ కోసం ఆపారు. ఈ సమయంలో డ్రైవర్లు పూర్తి నిజాయితీతో లైన్‌లో నిలబడ్డారు. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే వారు మద్యం సేవించలేదు. అయినప్పటికీ వారికి బ్రీత్ అనలైజర్ పరీక్షలో పాజిటివ్‌గా వచ్చింది. యంత్రం 10 రీడింగ్‌ను చూపించింది. ఇది నిర్దేశించిన పరిమితికి మించి ఉంది. డ్రైవర్లు తాము మద్యం సేవించలేదని చెప్పారు. కావాలంటే వారిని మరోమారు పరీక్షించమని పోలీసులను కోరారు.తాము మద్యం సేవించలేదని, కానీ, ఇంతకు ముందే పనస పండు తిన్నామని డ్రైవర్లు పోలీసులకు చెప్పారు. దీని కారణంగానే పరీక్షలో రీడింగ్ పాజిటివ్‌గా వచ్చిందని చెప్పారు. దాంతో పోలీసులు తమపై తాము ఈ పరీక్ష చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా వారికి మొదటి పరీక్ష సరిగ్గా వచ్చింది. కానీ, జాక్‌ఫ్రూట్ తిన్న తర్వాత పరీక్ష చేసిన వెంటనే, పరీక్ష విఫలమైంది. ఇందులో, ఆ వ్యక్తి మత్తులో ఉన్నట్లు ప్రకటించారు. నివేదికల ప్రకారం, జాక్‌ఫ్రూట్ తిన్న తర్వాత ఇథనాల్ అవశేషాలు నోటిలో ఉంటాయి. కాబట్టి ఇది జరిగింది. దీని తర్వాత, పరీక్ష చేసినప్పుడు, అది పాజిటివ్‌గా వస్తుంది.

# పేకమేడలా కూలిపోయిన ఇళ్లు.. ముంబయిలో భారీ వర్షాల ఎఫెక్ట్



న్యూఢిల్లీ : మహారాష్ట్ర రాజధాని ముంబైని భారీ వర్షం ముంచెత్తింది. రాత్రి నుంచి కురిసిన ఎడతెరిపి లేని వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. చాలా ప్రాంతాలు నీట మునిగాయి. కొండ చివరి అంచున ఉన్న ఇళ్లు నేలకూలాయి. భండూప్ ఖిండిపాడ ప్రాంతంలో ఇళ్లు కూలిపోయాయి. కొండపై అడుగుల ఎత్తులో ఉంది. దానిపై అంతే పెద్ద రక్షణ గోడ నిర్మించబడింది. ఈ కొండ జనసాంద్రతతో నిండి ఉంది. ఈ సాయంత్రం, ఈ పగుళ్ల వల్ల ఈ గోడపై ఉన్న ఐదు ఇళ్ళు కూలిపోయాయి. కొంతమంది స్థానికులు ఈ భయానక దృశ్యాన్ని తమ మొబైల్ ఫోన్‌లలో బంధించారు. ఆ దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ పగుళ్లతో పాటు ఐదు ఇళ్ళు కూలిపోయినప్పటికీ, వారిని సకాలంలో ఖాళీ చేయించారు, కాబట్టి ఎటువంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదు. మరోవైపు రాత్రి నుంచి కురిసిన ఎడతెరిపి లేని వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. చాలా ప్రాంతాలు నీట మునిగాయి. రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధాన రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి. అంధేరిలో రద్దీగా ఉండే సబ్‌వేలు సహా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. అంధేరీ సబ్‌వేని అధికారులు మూసివేశారు. భారీ వర్షాలు విమాన రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపాయి. రానున్న 24 గంటల పాటు ముంబై, కొంకణ్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ చెప్పింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. థానే, పాల్ఘర్‌లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఐఎండీ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. ముంబై సమీప ప్రాంతాల ప్రజలు సముద్ర తీరానికి వెళ్లొద్దని హెచ్చరించారు. అటు ఢిల్లీలోనూ ఎడతెరపిలేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. తెల్లవారుజాము నుంచి కురుస్తున్న వానతో ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. రెండ్రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి ఎక్కడికక్కడ రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# మరింత పవర్ ఫుల్‌గా మారిన ఇండియన్ పాస్‌పోర్ట్..! ఈ దేశాలకు వీసా లేకుండానే వెళ్లొచ్చు..

హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్‌లో ఇండియన్ పాస్‌పోర్ట్ తన స్థానాన్ని మరింత మెరుగుపర్చుకుంది. తాజా మిడ్ ఇయర్ అప్డేట్‌లో ఎనిమిది స్థానాలు ఎగబాకి 77వ స్థానానికి చేరుకుంది. పాస్‌పోర్ట్ ఉన్నవారు ముందస్తు వీసా లేకుండా ఎక్కువ దేశాలకు వెళ్లే అవకావం ఉండే పాస్‌పోర్ట్‌లకు ఈ ర్యాంకింగ్‌లు ఇస్తుంటారు. గత ఆరు నెలల్లో ఏ దేశం కూడా ఇంత మెరుగైన ర్యాంకింగ్‌ను పొందలేదు. అంటే ఏకంగా 8 స్థానాలు మెరుగుపర్చుకోలేదు.ప్రస్తుతం హెన్లీ పాస్‌ఫోర్ట్ ఇండెక్స్‌లో 77వ స్థానంలో ఉన్న ఇండియన్ పాస్‌పోర్ట్‌తో మనం ఏకంగా 59 దేశాలకు వీసా లేకుండానే వెళ్లొచ్చు. 77వ స్థానానికి రాకముందు 57 దేశాలకు ముందస్తు వీసా లేకుండా వెళ్లే అవకాశం ఉండేది. కాగా, 227 దేశాలకు గాను 193 దేశాలకు వీసా రహిత యాక్సెస్‌తో సింగపూర్ ఇండెక్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. జపాన్, దక్షిణ కొరియా 190 దేశాలకు విత్ అవుట్ వీసా యాక్సెస్ కలిగి ఉన్నాయి. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీతో సహా ఏడు %జుఖ% దేశాలు మూడవ స్థానంలో నిలిచాయి. న్యూజిలాండ్, గ్రీస్, స్విట్జర్లాండ్‌తో కలిసి ఐదవ స్థానంలో ఉన్నాయి. ఒకప్పుడు ప్రపంచవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉన్న అమెరికా, యుకెలు తమ ర్యాంకింగ్స్‌ను కోల్పోతున్నాయి. 186 దేశాలకు వీసా లేకుండా యాక్సెస్ కలిగి యుకె ఆరవ స్థానానికి పడిపోయింది. 182 దేశాలకు యాక్సెస్‌తో యుఎస్ 10వ స్థానానికి పడిపోయింది. ఇండెక్స్ ప్రకారం.. యుఎస్ మొదటి పది స్థానాల నుండి పూర్తిగా పడిపోయే ప్రమాదం ఇదే మొదటిసారి. యుఎఇ, చైనా, సౌదీ అరేబియా దశాబ్ద కాలంలో అతిపెద్ద మార్పులను చూస్తున్నాయి. కేవలం పదేళ్లలో 42వ స్థానం నుండి 8వ స్థానానికి ఎగబాకిన %ఖూాజు% ప్రత్యేకతను సంతరించుకుంది. చైనా కూడా గత దశాబ్దంలో 34 స్థానాలు పెరిగి నాటకీయంగా 2025లో 60వ స్థానానికి చేరుకుంది.

# పరవళ్లు తొక్కుతున్న తెలంగాణ నయాగరా..




హైదరాబాద్: కుండపోత వర్షాలతో బోగత జలపాతానికి వరద పోటెత్తింది.. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో బోగత జలపాతాల వద్ద అత్యంత ప్రమాదకరంగా వరద ఉధృతంగా ప్రవహిస్తుంది.. ప్రమాదాలు పొంచి ఉండడంతో జలపాతాలలో జలకాలకు లోపలికి ఎవరినీ అనుమతించడం లేదు.. ములుగు జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.. అనేక వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా బోగత జలపాతాలకు జలకల సంతరించుకుంది. జలపాతాల వద్ద వరద అత్యంత ప్రమాదకరంగా ఉప్పొంగి ప్రవహిస్తుంది.ఎగువన ఛత్తీస్గడ్ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో బోగత జలపాతాలకు వరద పోటెత్తింది.. అత్యంత ప్రమాదకరంగా జలపాతాల వద్ద వరద ప్రవాహం ఉప్పొంగి ప్రవహిస్తుంది.. ప్రమాదాలు పొంచి ఉండడంతో జలపాతాల సందర్శన తప్ప లోపలికి దిగి జలకాలు ఆడడం కోసం ఎవరిని అనుమతించడం లేదు..ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో జలపాతాలకు మరింత వరద పెరిగే అవకాశం ఉందని అధికారులు అప్రమత్తమయ్యారు..వరద పోటెత్తడం వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని అటవీశాఖ సిబ్బంది, పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు..

# వామ్మో ఇంత మంది బాధితులా.. క్రిప్టో కరెన్సీ పేరుతో భారీ మోసం!



హైదరాబాద్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారుగా 15 వేయిలకు పైగా క్రిప్టో కరెన్సీ బాధితులు న్నారు. గత రెండేళ్లుగా వీరంగా క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడుతున్నారు. అయితే కస్టమర్లను పెంచుకునేందుకు సదురు కంపెనీ పెట్టుబడి పెట్టిన వాళ్లకు కొంత లాభాన్ని ఇవ్వడం స్టార్ట్ చేసింది. ఈ క్రిప్టో కరెన్సీ పెట్టుబడి పెట్టించేందుకు కొంత మంది ఏజెంట్ అవతారమెత్తారు. 25 నుంచి 30 శాతం వరకు వడ్డీ వస్తుందని నమ్మబలికారు. కస్టమర్లను నమ్మించేందుకు మొదట చెప్పిన విధంగానే అధిక వడ్డీలు ఇచ్చారు. అంతే కాకుండా కొంత మందిని దేశాల్లో తీసుకెళ్లి.. మంచి పార్టీలు ఇచ్చారు. తమకు లాభాలు అధికంగా రావడంతోనే కంపెనీలు తీసుకెళ్లాయని స్థానికంగా ప్రచారం చేసుకున్నారు. ఇది నమ్మి చాలా మంది పెట్టుబడులు పెట్టారు. ఇదే అదునుగా భావించిన సదురు కంపెనీ అందిన కాడికి డబ్బును తీసుకొని బిచాన ఎత్తేసింది.ఇదే తరహా మోసం జగిత్యాల జిల్లాలోనూ వెలుగు చూసింది. పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టి మోసపోయిన కొంత మంది బాధితులు గుట్టు చప్పుడు కాకుండా.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ పేరు బయటకు రాకుండా చూడాలని పోలీసులను కోరుతున్నారు. ఇందులో అధికంగా ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులే ఉన్నారు. బాధితులు పెద్ద సంఖ్యలో ఉన్నా.. ఎవరు బయటకు రావడం లేదు. ఇదంతా ఆన్లైన్ బిజినెస్ కావడంతో ఎవరికి తెలియకుండా రహస్యంగా పెట్టుబడి పెట్టారు. ఆన్లైన్లో డిజిటల్ కరెన్సీ ఉన్నా.. అవి డబ్బుల రూపంలో రావడం కష్టం. రాజకీయ పార్టీకి చెందిన నేతలు, పోలీసు అధికారులు అందరూ.. ఇందులో పెట్టుబడి పెట్టి మోసపోయారు. క్రిప్టో కరెన్సీకి సంబంధించిన ముఖ్యమైన కంపెనీ ప్రతినిధులు దేశాల్లోకి వెళ్లిపోయారు.. ఇక్కడి ఏజెంట్లు కూడా ఎవరికి దొరకకుండా తిరుగుతున్నారు. తమకు సంబంధం లేదని చేతులేత్తేస్తున్నారు.క్రిప్టో కరెన్సీపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో.. చాలా మంది ఇందులో పెట్టుబడి పెట్టారు. గత ఆరు నెలల నుంచి పూర్తిగా లావాదే 'లు ఆగిపోయాయి. ఇప్పుడు.. ఇప్పుడే.. కొంత మంది బాధితులు బయటకు వస్తున్నారు. కానీ ఇంకా పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదు. ఆన్లైన్ పెట్టుబడి పెట్టడంతో.. సదరు కంపెనీ ప్రతినిధులను అరెస్టు చేయడం కూడా ఇబ్బందిగానే మారింది. ఇప్పుడు ఎక్కడ విన్న క్రిప్టో కరెన్సీ గురించే మాట్లాడుకుంటున్నారు. తాము మోసపోయామని చెప్పుకుంటున్నారు. అయితే దీనిపై స్పందించిన పోలీసులు ఎవరైనా తమకు ఫిర్యాదు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామంటున్నారు. ఇలాంటి పెట్టుబడుల విషయంలో జనం జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. మోసపోయిన బాధితులు ఫిర్యాదు చేయవచ్చిన పోలీసులు అంటున్నారు.

# మిర్యాలగూడలో ఆర్టీసీ బస్సుకు నిప్పుపెట్టిన దుండగులు..!




నల్గొండ :జిల్లాలో ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన కలకలం రేపింది. మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో ఆర్టీసీ బస్సుకు నిప్పుపెట్టారు గుర్తు తెలియని దుండగులు. జులై 22 అర్ధరాత్రి దాటిన తరువాత ఆర్టీసీ బస్సుకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. కాలిపోయిన బస్సు మిర్యాలగూడ డిపోకు చెందిన TS05Z0047 నంబర్‌గా గుర్తించారు. రోజువారీగా తడకమళ్ల గ్రామంలోని ప్రధాన బస్‌స్టాప్ కూడలిలో నైట్‌హాల్ట్ కోసం పార్క్ చేసి ఉంచారు. ఈ క్రమంలోనే గుర్తుతెలియని ఆకతాయిలు బస్సు వెనుక భాగంలో నిప్పు అంటించడంతో మంటలు చెలరేగాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ ఘటనకు తాగుబోతులు లేదా గంజాయి బ్యాచ్ పనిగా అనుమానిస్తున్నారు.స్థానికుల సమాచారం మేరకు మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్య సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మరో వైపు ఆర్టీసీ అధికారులు సైతం గ్రామానికి చేరుకొని బస్సును పరిశీలించారు. బస్సును తగులబెట్టేందుకు ప్రయత్నించిన వారి ఆచూకీ కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.. ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని సీసీ కెమెరాలను కూడా పరిశీలిస్తున్నారు.

# గంజాయి మత్తులో వ్యక్తి హల్ చల్



హైదరాబాద్: మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లిలో ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. మూసాపేటలో నడిరోడ్డుపై హంగామా సృష్టించాడు. ఓ ఫ్యామిలీ ప్రయాణించే కారును ఆపి దాదాగిరికి దిగాడు. కారు బానెట్‌పైకి ఎక్కి ఫ్యామిలీపై దాడి చేయబోయాడు. ఆ వ్యక్తి గంజాయి మత్తులు ఉన్నట్లు స్థానికులు చెప్పారు. కారుపైకి ఎక్కి ముందుభాగంలోని అద్దం మీద నుంచి పలుమార్లు కొట్టడానికి ప్రయత్నించాడు. ఆ వ్యక్తిని చూసి కారులోని ఫ్యామిలీ భయపడిపోయింది.స్థానికులు కల్పించుకుని ఆ వ్యక్తిని కారు మీద నుంచి కిందకు దించారు. దీంతో కారులోని ఫ్యామిలీ ఊపిరి పీల్చుకుని అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయితే గంజాయి మత్తులో ఉన్న వ్యక్తి చర్యలను ఫోన్‌లో రికార్డ్ చేయడంతో ఆ దృశ్యాలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. ఈ ఘటన మంగళవారం రాత్రి జరిగినట్లు తెలుస్తోంది. అలాంటి వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని నగర వాసులు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ నగరం పోకిరీలకు అడ్డాగా మారుతుందని నగర వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. . మద్యమత్తు, గంజాయి మత్తులో ఇతరులపై దాడులకు తెగబడుతున్నారు. పోలీసులు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఎక్కడో ఓచోట ఇలాంటి సంఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. గంజాయి, డ్రగ్స్ పట్ల పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

# Flood-like situations in parts of Rajasthan due to heavy rainfall



Heavy rainfall in Rajasthan over the past 24 hours has resulted in flood-like conditions in several cities, including Ajmer, Pushkar, Bundi, Sawai Madhopur, and Pali, officials said on Saturday.Many villages have been cut off as rivers, drains, and dams overflowed due to the intense rain.On Friday night, 17 individuals became stranded in the Banas River near Golera village in the Todaraisingh area of Tonk, but they were later rescued by the State Disaster Response Force (SDRF).In Ajmer's Dargah area, several people were swept away by the strong water flow, prompting locals to intervene and rescue them.As a result of continuous rainfall in Ajmer, a dilapidated house collapsed in Lakhan Kotdi on Saturday morning. Fortunately, the family had vacated the premises the day before due to the appearance of cracks in the structure, the police said.Meanwhile, Ajmer's Ana Sagar lake is overflowing as a result of the persistent rain, with locals using sandbags to try to control the flow.Municipal Corporation Chief Engineer Vinod Manohar stated that waterlogging occurred due to the overflow from the lake's outlets, and the channel gates have been opened.According to the MeT department, Rajasthan has received 126 per cent more rainfall than normal since the start of the monsoon season on June 1.Jaipur MeT department director Radhey Shyam Sharma indicated that a depression over eastern Rajasthan is expected to gradually move toward western Rajasthan, weakening in the next few hours into a well-marked low-pressure area.Heavy to very heavy rain is expected in the Jodhpur division on Saturday, with moderate to heavy rain anticipated in some areas of the Ajmer and Udaipur divisions. The likelihood of reduced heavy rain activity in the Bharatpur, Jaipur, Kota, and Bikaner divisions from Saturday is also strong, Sharma added.He further noted that a rapid decline in rain activities across the state is likely from Sunday onward, providing relief from the heavy downpours for the following week.A new wave of heavy rain could potentially return to eastern Rajasthan around July 27-28, the director mentioned.In the last 24 hours, ending at 8.30 am on Saturday, the highest rainfall recorded was 234.0 mm in Nainwa of Bundi district, followed by 230 mm in Merta City of Nagaur, 190 mm in Mangliawas of Ajmer, 180 mm in Nasirabad of Ajmer, and 160 mm in Pratapgarh.


# 'Aadhaar, voter, ration cards considered only for identification': EC justifies SIR in Bihar

The Election Commission of India has justified its ongoing Special Intensive Revision (SIR) of electoral rolls in Bihar saying it adds to the purity of the election by "weeding out ineligible persons" from the electoral rolls.The affidavit filed by the poll panel in a plea challenging the June 24 order directing SIR of electoral roll pan-India starting from Bihar, said despite legal concerns Aadhaar, voter card and ration card were already being considered by the commission for the limited purpose of identity during the SIR-2025 exercise."The SIR exercise adds to the purity of elections by weeding out ineligible persons from the electoral roll. The entitlement to vote flows from Article 326 read with Sections 16 and 19 of the RP Act 1950 and Section 62 of the RP Act 1951 which contains certain qualifications with respect to citizenship, age, and ordinary residency. An ineligible person has no right to vote, and thus, cannot claim a violation of Articles 19 and 21 in this regard," the ECI said in a detailed affidavit.It referred to the July 17 order of the top court asking the ECI to consider Aadhaar, voter IDs and ration cards for the purpose of SIR-2025."In addition to the legal concerns already articulated hereinabove, these documents are, in fact, already being considered by the Commission for the limited purpose of identity, during the SIR process," it said.The ECI continued, "A bare perusal of the enumeration form issued under the SIR Order reveals that the Aadhaar number may be voluntarily furnished by a person furnishing the enumeration form. Such information is utilised for the purpose of identification, in accordance with Section 23(4) of the Representation of the People Act, 1950, and Section 9 of the Aadhaar (Targeted Delivery of Financial and Other Subsidies, Benefits and Services) Act, 2016."

# Peace no longer bought through appeasement in J-K: Jitendra Singh

Ahead of the sixth anniversary of the abrogation of Article 370, which removed the special status granted to Jammu and Kashmir, Union Minister Jitendra Singh said peace was no longer bought through appeasement in the region.In an exclusive video interview with PTI, Singh said since the removal of Article 370 from Jammu and Kashmir, there has been greater integration of the people of the region with the rest of the country."What is not often discussed is that there is a lot of mental union happening. For example, a citizen from Jammu and Kashmir looked at himself as someone different because he had been conditioned like that in his grooming. Now there is a sense of belonging," said Singh, a three-term Lok Sabha member from Udhampur and Minister of State in the Prime Minister's Office.He said several laws that were not applicable to Jammu and Kashmir because of Article 370, have been implemented over the last six years.On August 5, 2019, the Centre abrogated Article 370, which accorded a special status to the erstwhile state of Jammu and Kashmir. The government also divided Jammu and Kashmir into two union territories -- Jammu and Kashmir, and Ladakh.Singh said previous governments used to indulge in talks with Pakistan and try to woo them and would also reach out to the separatists and finally end up nowhere."I think Prime Minister Modi's government made a huge departure from this. The result is that even the erstwhile separatists have fallen in line. Now, we are in a position where peace is no longer bought through appeasement. It is no longer a peace bought at the conditions of the others," he said."It is a peace by the preference of the government in India or the people of India," Singh said.In August 2019, the Union government scrapped the special status accorded to Jammu and Kashmir under Article 370 of the Constitution and carved two union territories from the state.Singh said the daughters of Jammu and Kashmir were discriminated against as they did not have rights to property of their parents if they married outside the state."This is no longer the case now," he said, adding that the abrogation of Article 370 made sure that laws applicable in the rest of the country were effective in Jammu and Kashmir as well.He said refugees from Pakistan too were deprived of citizenship despite the same section of population giving India two prime ministers and one deputy prime minister -- Inder Kumar Gujral and Manmohan Singh, and L V Advani, respectively."This is a huge, huge unravelling happening, not only vis-a-vis the Constitution, democracy, but also by the norms of human dignity. So, all that stands corrected," Singh said.The minister said even among common citizens of Jammu and Kashmir, there is a sense of belonging with the rest of the country."That is the reason you see most of the youth from Jammu and Kashmir are doing very well for themselves across the sectors, across the country," Singh said.He said terrorism had disrupted development in Jammu and Kashmir."Many of the projects, particularly in Kashmir valley, got stalled because of the conditions that were there. For the first time, rail arrived in J&K way back in 1972. But then we have to wait for more than five decades. Again, Prime Minister Modi came in, took a firm resolve to take the train to Kashmir valley," Singh said.

# Day of 'surprise' events capped by Dhankhar's abrupt resignation



Jagdeep Dhankhar's decision to resign as Vice President on Monday night has triggered a firestorm of speculation on whether there was more to it than "to prioritise health care", as his sudden move had capped a day of events in Rajya Sabha on his watch which took the government by surprise and put it in a damage-control mode.The usual effusive praise that is showered on an occupant of a high office on his departure was missing from the ruling alliance's side, an indication that the government was probably happy to see him go. It was the Opposition, which had signed a notice to impeach him last year for his alleged biases, that had nice words for him.Dhankhar had informed the House on Monday that he had received a notice for a motion to remove Justice Yashwant Varma, who is embroiled in a suspected corruption case, from 63 opposition MPs. The Vice President is ex-officio chairman of the Rajya Sabha.That the notice went against the government's plan to marshal a bipartisan motion for Justice Varma's removal in the Lok Sabha and not in the Upper House was made more embarrassing for the ruling alliance by the fact that it was an entirely opposition-sponsored exercise.Senior government ministers swung into action by getting many Rajya Sabha MPs of the BJP and its allies to put their signatures on a document which some members said was for a similar notice to ensure that opposition members alone were not behind the exercise in the Upper House.Many other signatories kept mum, while a few stated that they were not aware of the details as they signed a paper that did not carry details of the matter, drawing the conjecture that it was related to Dhankhar. A couple of senior leaders, however, insisted that it was all aimed at ensuring that National Democratic Alliance MPs were also part of the notice for Varma's removal.Another development that suggested the government's unhappiness with Dhankhar was the absence of the Leader of House in Rajya Sabha, J P Nadda, and Parliamentary Affairs Minister Kiren Rijiju from the meeting of the Business Advisory Committee, which includes members of different parties and decides on the House agenda, at 4.30 PM on Monday.The meeting, which was chaired by Dhankhar, was held as an earlier meeting, which Nadda and Rijiju had attended, could not arrive at a decision on the House's final agenda.Congress leader and Rajya Sabha MP Jairam Ramesh speculated in a post on X that something serious clearly occurred between 1 PM and 4.30 PM, which prompted Nadda and Rijiju to skip the BAC "deliberately". This naturally did not go well with Dhankhar, he claimed.Nadda told reporters that both of them were busy in official work and had informed the Rajya Sabha Chairman's office about it.A few BJP members were also critical of Dhankhar's decision to allow the Leader of Opposition in Rajya Sabha, Mallikarjun Kharge, to launch a sharp attack on the government over Operation Sindoor during the Zero Hour when the ruling alliance had already expressed its willingness for a discussion on the issue.At 9.25 PM on Monday, Dhankhar (74) announced his resignation "to prioritise health care and abide by medical advice".Barring Prime Minister Narendra Modi, who put out a brief post, most of the leading government figures refrained from offering any comment.Modi said on X, "Shri Jagdeep Dhankhar Ji has got many opportunities to serve our country in various capacities, including as the Vice President of India. Wishing him good health."Opposition MP Kapil Sibal, long a bitter critic of Dhankhar, lauded him as a nationalist and patriot.He wanted the opposition and the government to work together to enhance India's standing in the world, the senior lawyer said.Many leaders are of the view that the ties between Dhankhar and the government might have got strained over a period of time, but there is little clarity on the reasons for these differences.

# ChatGPT processing record number of prompts!





Artificial intelligence is the booming technological revolution in the globe currently and it has started to grab the attention all over now. In this context, ChatGPT is now processing an incredible 2.5 billion prompts every day across the world. This means users are relying on it nearly one trillion times a year.In the United States alone, around 330 million prompts are sent daily. What's even more impressive is how quickly this growth happened in just eight months, daily usage more than doubled from 1 billion in December 2024 to 2.5 billion by July 2025.The number of weekly active users also shot up, going from 300 million in late 2024 to over 500 million by March 2025. This shows that ChatGPT is no longer just a tool for fun or curiosity people now use it daily for tasks like writing, coding, researching, learning, and chatting.To understand its size, compare it to Google, which handles about 13 to 16 billion searches a day. That means ChatGPT now processes around 15–20% of Google's daily volume a huge leap for an AI assistant.OpenAI is also working on new features like the ChatGPT Agent, which can complete tasks on behalf of users, and an AI-powered web browser, signaling that ChatGPT may soon compete even more directly with traditional search engines.

# Pulasa Fish @ Godavari: Why Is It So Costly?



The Godavari region is famous for some of its finest seafood and also culturally significant Pulasa fish. This happens to be one of the most priced assets of the Godavari region, and the same is on display again as this super famous fish variety has returned to the Godavari waters.With the arrival of the monsoon season, the Pulasa fish festival has also returned to the area. In this context, a Pulasa fish weighing 2 kg was sold for a huge amount of ?22,000 in an auction held at Yanam. This fish is very special and is only available for a short time from July to August every year. Pulasa is not just any fish. It is considered a rare and tasty delicacy, especially in the Godavari districts of Andhra Pradesh.Every monsoon season, the Pulasa fish swims from the Bay of Bengal into the Godavari River to lay eggs. This natural journey happens only once a year and creates a lot of excitement among fish lovers.People in the region wait eagerly for this season, as they believe Pulasa caught during this time is the tastiest. The fish is known for its soft texture and rich flavour, which makes it very expensive.The arrival of Pulasa turns into a celebration in the Godavari region, with many people willing to pay high prices just to taste it. For locals, it's not just about eating fish it's about enjoying a seasonal tradition that brings joy and pride every year.

# India's Passport Ranks Higher in Henley Index




India's passport has made a notable improvement in the Henley Passport Index 2025. It has moved up eight places from 85th to 77th, despite gaining only two more visa free destinations. This means Indian passport holders now have access to 59 countries without needing a prior visa. These include popular travel destinations like Malaysia, Indone sia, the Maldives and Thailand, which offer visa-free access. Additionally countries such as Sri Lanka, Macau and Myanmar provide visa on arrival (VOA) options. The Henley Passport Index ranks passports based on the number of destinations their holders can visit without needing a visa. Singapore holds the top spot, granting access to 193 destinations, followed by Japan and South Korea with access to 190 countries. Seven European countries Denmark, Finland, France, Germany, Ireland, Italy and Spain share third place with access to 189 countries each.At the bottom of the index, Afghanistan ranks the lowest, with visa-free access to just 25 destinations. Meanwhile the United Kingdom and the United States, once holding the top positions have dropped one spot each and now rank 6th and 10th respectively. The UK offers visa-free access to 186 destinations, while the US passport allows access to 182 destinatio ns.Saudi Arabia has seen the biggest improvement, adding four destinations to its tally, bringing its total to 91. China, on the other hand, has risen 34 places since 2015, now ranking 60th, though it still lacks access to Europe's Schengen Area.Dr. Juerg Steffen CEO of Henley & Partners, noted that there is an increasing demand for alternative residence and citizenship options, particularly from US and UK nationals. As geopolitical uncertainties grow, mobility and citizenship planning have become crucial for securing broader global access and stability.


# Vegetable vendor gets Rs 29 lakh notice: Here's Why?




After the introduction of the GST model by the government of India, several independent vendors across the country have been receiving various GST notices for massive amounts of money.In this context, we have a vegetable vendor in Bengaluru, who has reach GST notice for an amount of ?29 lakh. He has been dealt with a major shocker as he received this massive fine from the GST authorities, a short while back and is compelled to pay the same now.This man reportedly sold vegetable produce were ?1.63 crore over the last four years. This triggered the GST Council and he invited a fine amounting to ?29 lakh.This is primarily due to the fact that vegetable had been receiving payments online through UPI from his customers, and this turned out to be a crucial cause against him.The vendor has been saying that he is unaware of the kind notices that are going to be issued by the GST Council, and that is the reason why he accepted the UPI payments in the first place.It has to be seen if he would be getting any sort of relief from the GST council regarding this payment that he has been compelled to pay.After this incident, several vendors across the Bengaluru city have stopped taking online payments in order to avoid coming on the radar of the GST Council.


# Google AI Giving Headache To Websites?

All the while, websites used to serve as the crucial data pool for information and communications. But the introduction of the Google AI for information has become a major bane in the website industry.Google's AI Overviews are short, AI-generated answers that appear at the top of Google Search results. Instead of just showing website links, Google now provides a summary of information using artificial intelligence. This feature helps users get quick answers without needing to click on different websites.These summaries were first introduced as part of an experiment called Search Generative Experience in 2023. In May 2024, they officially became a regular part of Google Search under the name "AI Overviews." They are now available in more than 100 countries, including India, and support many languages. Users can even choose how simple or detailed they want the answers to be.While helpful for users, AI Overviews have caused problems for many websites and publishers. Since users get the answers directly from Google, fewer people are visiting the original websites. This has led to a big drop in web traffic and ad income for many news and content publishers. Some companies in Europe have even filed legal complaints against Google, saying it's unfair and hurting their business.There are also concerns about copyright. Some people say Google is using their content without permission. However, Google says they include links to the original sources, so the creators still get credit. Another issue is accuracy sometimes the AI gives wrong or strange answers, like once suggesting to add glue to pizza. Google says these mistakes are rare and it is working to improve the system.Overall, Google's AI Overviews aim to make search faster and easier. But they are also changing how people use the internet and raising serious concerns among publishers, regulators, and users alike.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

రాయల్ స్పోర్ట్స్




రాయల్ సినిమా

# ఇంగ్లండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్.. భారత్‌దే వన్డే సిరీస్



భారత మహిళల జట్టు ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉంది. తొలుత టీ20 సిరీస్ ఆడిన తర్వాత రెండు జట్ల మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరిగింది. టీ20 సిరీస్ తర్వాత, వన్డే సిరీస్‌లోనూ భారత మహిళల జట్టు ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. మూడో వన్డే చెస్టర్-లే-స్ట్రీట్‌లో జరిగింది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు ఇంగ్లండ్‌ను మూడో, చివరి వన్డేలో 13 పరుగుల తేడాతో ఓడించింది. దీనితో భారత్ 2-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుతమైన బ్యాటింగ్‌తో సెంచరీ సాధించారు. ఈ శతకంతో హర్మన్‌ప్రీత్ ఇంగ్లండ్ గడ్డపై చరిత్ర సృష్టించారు. హర్మన్‌ప్రీత్ కౌర్(102) సెంచరీతో అదరగొట్టగా..క్రాంతి గౌడ్(6/52) సూపర్ బౌలింగ్ తోడవడంతో మూడో మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది.భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌తో పాటు జెమీమా రోడ్రిగ్స్(45 బంతుల్లో 50 పరుగులు), స్మృతి మంధాన(45), హర్లీన్ డియోన్(45) రాణించడంతో భారత్ 5 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఇంగ్లాండ్ జట్టు 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌట్ అయింది. క్రాంతి గౌడ్ తన అద్భుతమైన బౌలింగ్‌తో ఆ జట్టును కట్టడి చేసింది. ఇంగ్లాండ్ జట్టును తీవ్రంగా దెబ్బతీసింది. క్రాంతి గౌడ్ 6 వికెట్లు పడగొట్టగా.. శ్రీచరణి 2 వికెట్లు తీసింది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో నాట్ సీవర్(98) గొప్పగా ఆడినా.. ఇంగ్లాండ్ జట్టును గెలిపించలేకపోయింది. ఎమ్మా లాంబ్(68), అలిస్(44) రాణించారు.ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ 84 బంతుల్లో 102 పరుగులు చేశారు. ఇందులో 14 ఫోర్లు ఉన్నాయి. వన్డేల్లో హర్మన్‌ప్రీత్‌కు ఇది ఏడో సెంచరీ. మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ కేవలం 82 బంతుల్లోనే సెంచరీ సాధించారు. దీనితో ఆమె మహిళల వన్డే క్రికెట్‌లో అతి వేగవంతమైన సెంచరీ సాధించిన రెండో భారత క్రీడాకారిణిగా నిలిచారు.భారత మహిళల జట్టు తరఫున వన్డేల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు స్మృతి మంధాన పేరు మీద ఉంది. ఆమె ఈ ఏడాది ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించారు. మంధానా ఐర్లాండ్‌పై కేవలం 70 బంతుల్లోనే సెంచరీ చేశారు.అంతేకాకుండా హర్మన్‌ప్రీత్ కౌర్ ఇంగ్లండ్ గడ్డపై వన్డేల్లో 3 సెంచరీలు సాధించిన తొలి సందర్శక మహిళా క్రికెటర్ అయ్యారు. ఇంతకుముందు దిగ్గజ క్రీడాకారిణులు మిథాలీ రాజ్, మెగ్ లానింగ్ ఇంగ్లండ్ గడ్డపై 2-2 సెంచరీలు సాధించారు. అలాగేవన్డే క్రికెట్‌లో హర్మన్‌ప్రీత్ 4 వేల పరుగులు కూడా పూర్తి చేసుకున్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన మూడో భారత క్రీడాకారిణిగా నిలిచారు. ఆమె పేరున 4069 పరుగులు నమోదయ్యాయి. భారత్ తరఫున మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు మిథాలీ రాజ్ పేరు మీద ఉంది, ఆమె 7805 పరుగులు చేశారు. 4588 పరుగులతో స్మృతి మంధాన రెండో స్థానంలో ఉన్నారు.

# చివరి మ్యాచ్ ఆడేసిన విధ్వంసక బ్యాటర్.. ఎమోషనల్ మూమెంట్!


ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లలో ఒకరైన ఆండ్రీ రస్సెల్ నేడు తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో 15 బంతుల్లో 36 పరుగుల దూకుడు ఇన్నింగ్స్‌తో ఆండ్రీ రస్సెల్ తన అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికాడు. జమైకాలోని సబీనా పార్క్‌లో జరిగిన తన చివరి మ్యాచ్‌లో ఆండ్రీ రస్సెల్ గతంలో కంటే మరింత దూకుడుగా ఆత్మవిశ్వాసంతో, నిర్దాక్షిణ్యంగా కనిపించాడు.240 స్ట్రైక్ రేట్‌తో 2 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అంటే 36 పరుగుల్లో 32 పరుగులు బౌండరీల నుంచి వచ్చాయి. నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి వికెట్ కీపర్ ఇంగ్లిస్ చేతికి చిక్కి ఔటయ్యాడు. ఆస్ట్రేలియాతో తన స్వస్థలమైన జమైకాలో జరగనున్న రెండో టీ20 తన చివరి వెస్టిండీస్ మ్యాచ్ అవుతుందని రస్సెల్ ఇప్పటికే ప్రకటించాడు. రస్సెల్ ఔటవ్వగానే ఆస్ట్రేలియా ఆటగాళ్లు అతని అద్భుతమైన కెరీర్‌కు అభినందనలు తెలిపేందుకు అతని వద్దకు పరిగెత్తారు.వెస్టిండీస్ రోస్టన్ చేజ్, షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ వరుసగా 2 వికెట్లు కోల్పోయి.. జట్టు 98-5 వద్ద కష్టాల్లో ఉన్నప్పుడు రస్సెల్ బ్యాటింగ్‌కు వచ్చాడు. ఆండ్రీ రస్సెల్ తన ఇన్నింగ్స్‌ను ధనాధన్‌గా ప్రారంభించి.. తన రెండో బంతికే సిక్స్ కొట్టాడు. బెన్ ద్వార్షుయిస్ బౌలింగ్‌లో మరో రెండు సిక్సర్లు బాది వేగంగా 7 బంతుల్లో 20 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత రస్సెల్ తర్వాతి ఓవర్లో ఆడమ్ జంపా బౌలింగ్‌లో ఒక ఫోర్, ఒక సిక్స్ కొట్టాడు. 15 బంతుల్లో 36 పరుగులు చేసి ఔటయ్యే ముందు నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో ఒక ఫోర్ కూడా కొట్టాడు.అంతకు ముందు ఆండ్రీ రస్సెల్‌కు గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది. ఇరు జట్ల ఆటగాళ్లు ఈ స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. మైదానం మధ్యలో వెస్టిండీస్, ఆస్ట్రేలియా ఆటగాళ్లు చప్పట్లు కొట్టి రస్సెల్‌ను గౌరవించారు. వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ఆండ్రీ రస్సెల్‌కు ఒక ప్రత్యేక బహుమతిని అందించింది.టాస్ గెలిచి మొదట బౌలింగ్ చేసిన ఆస్ట్రేలియా వెస్టిండీస్‌ను 172 పరుగులకే కట్టడి చేసింది. వెస్టిండీస్ తరఫున ఓపెనర్ బ్రాండన్ కింగ్ 36 బంతుల్లో 51 పరుగులు చేశాడు. ఆ తర్వాత అత్యధిక పరుగులు ఆండ్రీ రస్సెల్ బ్యాట్ నుంచి వచ్చాయి. ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రస్సెల్ 15 బంతుల్లో 36 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా తరఫున అనుభవజ్ఞుడైన లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపా 3 వికెట్లు తీయగా.. పార్ట్ టైం స్పిన్నర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్, నాథన్ ఎల్లిస్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్ లో జోష్ ఇంగ్లిస్(78), కామెరూన్ గ్రీన్(56) అద్భుతంగా రాణించడంతో ఆస్ట్రేలియా జట్టు 15.2 ఓవర్లలోనే 173 పరుగులు చేసి విజయాన్ని సాధించింది.

# సూర్య 'కరుప్పు'.. టీజర్ ఎలా ఉందో చూశారా?




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. నాన్ స్టాప్ గా మూవీల షూటింగ్స్ లో పాల్గొంటూ.. మంచి హిట్స్ అందుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు ఆయన యాక్ట్ చేస్తున్న సినిమాల్లో కరుప్పు ఒకటి. మల్టీ టాలెంటెడ్ ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఆ చిత్రంలో త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు.19 ఏళ్ల తర్వాత సూర్యతో ఆమె స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. అయితే యాక్షన్ అడ్వెంచర్ జోనర్ లో రూపొందుతున్న ఆ సినిమాను డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ పై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.జూలై 23న సూర్య పుట్టినరోజు సందర్భంగా విషెస్ చెబుతూ ఫస్ట్ లుక్ పోస్టర్ ?తో పాటు టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్.ముందుగా పోస్టర్ చూసుకుంటే.. సూర్య నలుపు దుస్తుల్లో కనిపించారు. తనదైన స్టైల్ లో నడుస్తూ అంచనాలు పెంచుతున్నారు. మరో పోస్టర్?లో ఓ భారీ విగ్రహం, త్రిశూలాలు, ఆయుధాలతో కూడిన గర్భగుడి వంటివి ఎలిమెంట్స్ ను చూపించి సినిమాపై క్యూరియాసిటీ కలిగేలా చేశారు మేకర్స్. ఇప్పుడు టీజర్ ఎలా ఉందో ఉందంటే..“కొబ్బరికాయ కొట్టి కర్పూరం వెలిగిస్తే శాంతించే దేవుడు కాదు.. మనసులో మొక్కుకుని మిరపకాయలు దంచితే రుద్రుడై వచ్చే దేవుడు” అంటూ వచ్చిన బ్యాక్ గ్రౌండ్ డైలాగ్ తో టీజర్ పవర్ ఫుల్ గా స్టార్ట్ అయింది. ఆ తర్వాత సూర్య కత్తి పట్టుకుని షాడోలో కనిపించారు. మరో షాట్ లో రిలాక్స్ డ్ ఉన్నారు. ఇంకో షాట్ లో లాయర్ గా దర్శనమిచ్చారు.“నా పేరు సూర్య.. నాకు ఇంకో పేరు..” అంటూ సందడి చేశారు. వివిధ పాత్రల్లో కనిపించిన సూర్య.. యాక్షన్ సీన్స్ తో అదరగొట్టారు. ఒక్కో సన్నివేశంలో వింటేజ్ మోడ్ లో కనిపించారు. సినిమాలో డ్యుయల్ రోల్ లో నటిస్తున్నట్లు టీజర్ ద్వారా క్లియర్ గా తెలుస్తోంది. ఓవరాల్ గా సూర్య ఫ్యాన్స్ కు మాత్రం టీజర్ ఫుల్ మీల్స్ లా ఉందని చెప్పాలి.టీజర్ కు సాయి అభ్యంకర్ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వేరే లెవెల్ లో ఉంది. ప్రతి సీన్ కు కరెక్ట్ గా సరిపోయింది. ఇది నా టైమ్ అంటూ సూర్య చెప్పిన డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. మొత్తానికి సూర్య పుట్టినరోజు కానుకగా రిలీజ్ చేసిన గ్లింప్స్.. అందరినీ మెప్పిస్తూ దూసుకుపోతోంది. గ్లింప్స్ అదిరిపోయిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. బర్త్ డే విషెస్ కూడా చెబుతున్నారు.

# స్ట్రాంగ్ గా కనిపిస్తున్నా, లోలోపల కుమిలిపోతున్నా



బుల్లితెరపై సందడి చేసే అందాల భామ రష్మీ గౌతమ్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గతంలో పలు సినిమాల్లో నటించిన రష్మి వాటి ద్వారా పెద్దగా బ్రేక్ అందుకోలేకపోయారు. కానీ ఎప్పుడైతే జబర్దస్త్ షో లో రష్మీ అడుగుపెట్టారో అప్పట్నుంచి తన కెరీరే మారిపోయింది. ప్రస్తుతం బుల్లితెర యాంకర్లుగా రాణిస్తున్న వారిలో రష్మీ కూడా ఒకరు.కేవలం జబర్దస్త్ మాత్రమే కాకుండా పలు షో లకు యాంకర్ గా వ్యవహరిస్తున్న రష్మీ సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటారనే విషయం తెలిసిందే. ఏ విషయాన్నైనా నిర్మొహమాటంగా వెల్లడించే రష్మీ ఇప్పుడు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఓ నెల రోజుల పాటూ తన సోషల్ మీడియా అకౌంట్స్ కు బ్రేక్ ఇవ్వనున్నట్టు రష్మీ ఓ పోస్ట్ చేస్తూ దాన్ని డిజిటల్ డీటాక్స్ అని పేర్కొన్నారు.ఆ పోస్ట్ లో ఓ నెల రోజుల పాటూ డిజిటల్ డీటాక్స్ పాటించాలనుకుంటున్నానని ఇప్పటికే వ్యక్తిగతంగా, ప్రొఫెషనల్ గా చాలా లో గా ఉన్నానని, కొన్ని సార్లు సోషల్ మీడియా మన నిర్ణయాలను ప్రభావితం చేస్తుందని, అది మన ఆలోచనలపై, మానసిక స్థితిపై చాలా తీవ్రంగా ప్రభావం చూపుతుందని, అందుకే నెల రోజుల పాటూ రెస్ట్ తీసుకుంటున్నానని చెప్పారు.మళ్లీ తిరిగి వచ్చే టైమ్ కు ఇప్పటికంటే స్ట్రాంగ్ గా ఉంటానని, డబుల్ ఎనర్జీతో తిరిగి వస్తానని, అలా రావాలంటే ఇప్పుడు ఉన్న ఎనర్జీని మళ్లీ తిరిగి తెచ్చుకోవాలి, దానికి ఇప్పుడు తనకు ఆత్మపరిశీలన కూడా అవసరమని, ఇది సోషల్ మీడియా ప్రభావం లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఉంటేనే కుదురుతుందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఎలాంటి సిట్యుయేషన్ లోనైనా మీరంతా నన్ను స్ట్రాంగ్ అమ్మాయిగానే చూశారని, కానీ నిజానికి లోపల చాలా కుమిలిపోతున్నానని, అందుకే కొన్ని విషయాలు సర్దుబాటు చేసుకోవాల్సిన టైమొచ్చిందని, మీకు టచ్ లో లేకపోయినా మీరు చూపించే ప్రేమ, సపోర్ట్ ఎప్పుడూ ఇలానే ఉంటాయని ఆశిస్తున్నానని ఎమోషనల్ పోస్ట్ చేశారు రష్మీ.రష్మీ చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా అసలు ఆమెకు ఈ పరిస్థితి రావడానికి కారణమేంటని కొందరు కామెంట్ చేస్తుంటే, మరికొందరు మాత్రం సోషల్ మీడియాలో రష్మిని మిస్ అవుతామని కామెంట్ చేస్తున్నారు. ఇంకొందరు రష్మీ స్ట్రాంగ్ గా కమ్ బ్యాక్ అవాలని కోరుకుంటున్నారు. ఈ నెల రోజులు రష్మీ ఫోటోలను, గ్లామర్ స్టిల్స్ ను అందరూ మిస్ అవడమైతే ఖాయం.

# మిరాయ్ వైబ్ మొదలైంది!




హనుమాన్ సినిమాతో అద్భుతమైన విజయాన్ని అందుకున్న తేజ సజ్జ, మరోసారి సూపర్ హీరోగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో వస్తున్న పాన్ ఇండియా మూవీ మిరాయ్ ఇప్పటికే టీజర్ ద్వారా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు క్రియేట్ చేసింది. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై టీజర్ విడుదలైనప్పటి నుంచే, భారీ విజువల్స్, కొత్త కథనంతో దేశవ్యాప్తంగా చర్చకు వచ్చింది.ఈ సినిమాకు సంబంధించిన మ్యూజికల్ ప్రమోషన్స్‌ను గ్రాండ్‌గా మొదలుపెట్టనున్నారు. మిరాయ్ లోని ఫస్ట్ సింగిల్ 'వైబ్ ఉంది' జూలై 26న విడుదల కాబోతోంది. పోస్టర్‌లో తేజ సజ్జ, రితికా నాయక్ జంటగా కనిపించగా, వీరి మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. గోల్డెన్ ఎనర్జీ స్పార్క్స్ మధ్యలో ఇద్దరూ స్టైలిష్ పోజ్ ఇవ్వడంతో, ఈ పాట ఎలా ఉంటుందోనని సంగీత ప్రియుల్లో ఆసక్తి పెరిగింది.తేజ సజ్జ డిఫరెంట్ లుక్‌తో, స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో హీరోగా మెరిసిపోతున్నారు. మరోవైపు, రితికా నాయక్ గ్లామరస్‌గా, తనదైన క్యారెక్టర్ లో కనిపిస్తున్నారు. వీరిద్దరి మధ్య ఉన్న కెమిస్ట్రీ అభిమానులను ఆకట్టుకునేలా ఉంది. బ్యాక్‌డ్రాప్‌లో స్పెషల్ వీఎఫ్ఎక్స్, మేజికల్ ఎనర్జీ ట్రైల్స్ ఉండటంతో సినిమాకు కొత్తదనాన్ని తెచ్చారు. ఈ మిరాయ్ సినిమా పూర్తిగా మైతో ఫాంటసీ నేపథ్యంలో రూపొందుతుండటం విశేషం.ఈ సినిమాలో విలన్ గా మనోజ్ మంచు కనిపించబోతుండగా, శ్రీయ శరణ్, జయరాం, జగపతి బాబు లాంటి ప్రముఖులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. డైరెక్టర్ కార్తిక్ కథ, స్క్రీన్‌ప్లే, సినిమాటోగ్రఫీ బాధ్యతలు తీసుకోవడం సినిమాకు అదనపు హైప్‌ను తీసుకొచ్చింది. మణిబాబు కరణం డైలాగ్స్ రాయగా, ఆర్ట్ డైరెక్షన్‌ను శ్రీ నాగేంద్ర తంగాల పర్యవేక్షిస్తున్నారు. అన్ని విభాగాల్లోను టెక్నికల్ టీమ్ అత్యుత్తమంగా పని చేస్తోంది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థకు వరుస బ్లాక్‌బస్టర్స్ తర్వాత, మిరాయ్ రూపంలో మరో పాన్ ఇండియా మేజర్ ప్రాజెక్ట్ లభించింది. టీజర్‌లో చూపించిన విజువల్ స్పెక్టాకిల్, సౌండ్ డిజైన్, గ్రాఫిక్స్ అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉన్నాయన్న అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ సినిమా కోసం రికార్డ్ స్థాయిలో వీఎఫ్ఎక్స్ వాడినట్టు సమాచారం. ఇక సెప్టెంబర్ 5న 'మిరాయ్' సినిమా ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది భాషల్లో, 2డి, 3డి ఫార్మాట్లలో విడుదల కానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM